



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY





పాఠకులకు, పాత్రికేయులకు, మార్కెటింగ్ సిబ్బందికి, రిపోర్టర్ సోదరులకు, మిత్రులకు, బంధువులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

విశ్వంవాయిస్ తెలుగు దినపత్రిక



SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 138 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ మంగళవారం 28 జనవరి 2025 పేజీలు : 12 వెల : 2/-


### ఢిల్లీ పోరులో

# ఆదివాసీలు ఎటు ?



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 5న జరిగే ఈ ఎన్నికలపై దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీల దృష్టీ నెలకొంది. దీనికి కారణం వరుసగా మూడుసార్లు ఢిల్లీని గెలిచిన ఆప్ తో కేంద్రంలో వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బీజేపీ ముఖాముఖీ తలపడుతుండటమే. ఈ పోరులో ఢిల్లీ ప్రజలు ఎటువైపు ఉన్నారనే దానిపై ఇప్పటికే పలు సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ వెలువడ్డాయి. తాజాగా దళితులు, ఆదివాసీ సంఘాల జాతీయ సమాఖ్య నాక్ డార్ తన సర్వేను ప్రకటించింది. దళితుల, ఆదివాసీ సంఘాల జాతీయ సమాఖ్య అంచనాల ప్రకారం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు వర్గాల ఓటు అధికార ఆమ్ ఆద్మీ పార్టీకేనని తేలిపోయింది. దాదాపు 35 నియోజకవర్గాల్లో వీరి మద్దతు ఆప్ కు ఆధిక్యాన్ని కట్టబెడుతున్నట్లు సర్వే తెలిపింది. ఢిల్లీ వ్యాప్తంగా 6256 మంది అభిప్రాయాలను ఈ సర్వేకు ఉపయోగించారు. ఇందులో 2574 మంది మహిళలు ఉన్నారు. ఆప్ కు 35 సీట్లలోనూ, బీజేపీకి 28 సీట్లలోనూ ఆధిక్యం లభించబోతుందని ఈ సర్వే తేల్చింది. కాంగ్రెస్ కు మరో 7 సీట్లు మిగతా 2

### జగన్ జమానాలో

# ఆంధ్రా సర్వనాశనం!

## నీతి అయోగ్ సంచలన నివేదిక

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** గత ప్రభుత్వ పాలనలో ఏపీ అప్పుల కుప్పగా మారిందని, విచ్చలవిడి ఆర్థిక విధ్వంసం చోటుచేసుకుందని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని నీతి అయోగ్ తేల్చిచెప్పింది. ఆ సంస్థ విడుదల చేసిన 'ఆర్థిక ఆరోగ్య సూచిక - 2025' సంచలన విషయాలను బయటపెట్టింది. జగన్ అధికారంలో ఉండగా ఆర్థిక లోటు, అతి తక్కువ మూలధన వ్యయం, భారీ అప్పుల వల్ల రాష్ట్రం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో కూరుకుపోయిందని ఆ నివేదికలో తెలిపింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశంలో 18 పెద్ద రాష్ట్రాల్లోని ఆర్థిక పరిస్థితులను విశ్లేషిస్తూ నీతి అయోగ్ ఓ నివేదికను రూపొందించింది. కాగ్, ఆర్బీఐతోపాటు వివిధ మార్గాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఆర్థిక ఆరోగ్య సూచిక రూపొందించింది. ఈ నివేదిక ప్రకారం ఆర్థిక క్రమశిక్షణలో ఏపీ అట్టడుగు నుంచి రెండో స్థానంలో నిలిచింది. అంటే మొత్తం 18 రాష్ట్రాల్లో ఏపీ 17వ స్థానంలో నిలిచి పేలవ పనితీరును మిగతా 2




### ఢిల్లీ కేంద్రంగా పవన్‌కు

# మోదీ బిగ్ టాస్క్!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కు కౌంట్ డౌన్ కొనసాగు తోంది. ప్రధాన పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. ఫిబ్రవరి 3తో ఎన్నికల ప్రచారం ముగియనుంది. ప్రధాన పార్టీలు.. మేనిఫెస్టోలు, హామీలతో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఢిల్లీలో నివసిస్తున్న ఇతర రాష్ట్రాల ఓటర్లను ఆకట్టుకునేందుకు బీజేపీ, కాంగ్రెస్ కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నాయి. తెలుగు ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు బీజేపీ నేతలు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ ను రంగంలోకి దించుతున్నారు.

**బీజేపీకి ప్రతిష్ఠాత్మకం :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమరం పతాక స్థాయికి చేరింది. ప్రతీ నియోజకవర్గంలో గెలుపు ప్రధాన పార్టీలకు కీలకంగా మారుతోంది. ఈ సమయంలో ఢిల్లీలో సెటిల్ అయిన ఇతర రాష్ట్రాల ఓటర్ల ను తమ వైపు మిగతా 2

### డిప్యూటీపై తేల్చేసిన లోకేష్

# త్వరలో రాజీనామా..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో కూటమి ప్రభుత్వంలో మంత్రిగా, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న నారా లోకేష్ కు డిప్యూటీ సీఎం ఇవ్వాలంటూ పార్టీలో పెద్ద ఎత్తున డిమాండ్లు వచ్చాయి. ఓ దశలో కూటమిలో మిత్రపక్షం జనసేన కూడా వీటిపై కౌంటర్లు ఇచ్చింది. చివరికి పార్టీ అధిష్టానం జోక్యం చేసుకుని లోకేష్ కు డిప్యూటీ సీఎం ప్రచారం ఆపాలంటూ ఆదేశాలు ఇచ్చింది. దీంతో నేతలు కాస్త శాంతించారు. ఈ నేపథ్యంలో తనకు డిప్యూటీ సీఎం పదవి డిమాండ్ పై లోకేష్ ఇవాళ స్పందించారు. తనకు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలంటూ వచ్చిన డిమాండ్లపై విశాఖ కోర్టుకు హాజరైన సందర్భంగా మంత్రి నారా లోకేష్ స్పందించారు. తనకు పదవులు ముఖ్యం కాదని చంద్రబాబు ఏ బాధ్యత ఇచ్చినా నిర్వహిస్తానంటూ నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. తద్వారా చంద్రబాబు డిప్యూటీ సీఎం ఇస్తే మాత్రం తీసుకుంటా అనే అర్థం వచ్చేలా లోకేష్ వ్యాఖ్యలు ఉన్నాయి. మరోవైపు ఒకే వ్యక్తి ఒకే పదవిలో మూడుసార్లు కొనసాగడం సరికాదనేది తన వ్యక్తిగత అభిప్రాయం మిగతా 2

### రాష్ట్రానికి ఐదేళ్ళలో వేల కోట్లు

# భారం



## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోండి పథకాలు అప్పుడే : సీఎం చంద్రబాబు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ ఆర్థిక పరిస్థితిపై నీతి అయోగ్ నివేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సివుందన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, రూపాయి ఇచ్చి పది రూపాయలు లాక్కున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల నుంచి ఎలా గట్టెక్కాలా? అని ఆలోచిస్తున్నానని కాస్త ఆలస్యమైనా అన్నిరకాలుగా పుంజుకుని రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఆర్థిక క్రమశిక్షణ పాటించలేదని, 18 పెద్ద రాష్ట్రాల ఆర్థిక ఆరోగ్య సూచీలో ఏపీ 17వ స్థానానికి పడిపోయిందని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని నీతి అయోగ్ సంచలన నివేదిక బయటపెట్టిన విషయం తెలిసిందే. ఈ పరిస్థితిపై స్పందించిన సీఎం చంద్రబాబు.. నీతి అయోగ్ కవర్ చేయని అంశాలు కూడా కొన్ని ఉన్నాయని వైసీపీ పాలనలో లోపాలను ఎత్తిచూపారు. కరెప్షన్ గవర్నమెంటును తాను కరెక్ట్ చేస్తూ ముందుకు వెళుతున్నానని వివరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక సుమారు రూ.9 లక్షల 75 వేల కోట్ల అప్పులు చేసిందని, కాంట్రాక్టర్లకు బకాయిలు పెట్టిందని చెప్పుకొచ్చారు. అప్పులకు వడ్డీలు కట్టలేని స్థితికి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులకు సకాలంలో వడ్డీలు చెల్లించకపోతే పరపతి పోతుందని, భవిష్యత్తులో రుణాలు లభించవని తెలిపారు. ఈ పరిస్థితి తలెత్తితే యువత ఫ్యూచర్ ప్రమాదంలో పడినట్లేనని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని గాడిలో పెడతామనే ఉద్దేశంతోనే ప్రజలు తమను గెలిపించారని, ప్రజల నమ్మకాన్ని నిలబెడతానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో 93% స్ట్రైక్ రేటుతో కూటమిని గెలిపించారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాల్సిన పరిస్థితి ఉంది. ఆలస్యమైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరస్తామని సీఎం తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రం ఆదాయం పెంచుకోవడమే ముఖ్యమని, ఆదాయం పెరిగితే ప్రజలకే మేలు జరుగుతుందని వివరించారు. అదే సమయంలో అంతా సెట్ అయినంతవరకు ప్రజలను వెయిట్ చేయమని చెప్పడం కుదరదని, సంక్షేమ పథకాలపై వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇప్పటికే కీలకమైన తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ పథకాలపై వర్క్ అవుట్ చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు ఉన్నా, పంచడం లేదని ప్రచారం చేస్తున్నారని, అందులో నిజం లేదని వివరించారు. కూటమి గెలిచిన తర్వాత కేంద్ర మిగతా 2



### అణగారిన వర్గాలకు అధికారం అందించడమే

# పార్టీ ప్రధాన లక్ష్యం

*స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్) జెండా దిమ్మ ఆవిష్కరణ*

*గణతంత్ర దినోత్సవం రోజునే స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్) ఆవిర్భావం*

*జనవరి 26తో పార్టీ ఆవిర్భవించి రెండు ఏళ్లు పూర్తి*

*వ్యవస్థాపకులు బర్రె ఆనంద్ కుమార్*

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" ఆవిర్భవించి జనవరి 26 నాటికి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాజమండ్రి, క్వారీ మార్కెట్ సెంటర్ లో పార్టీ వ్యవస్థాపకులు బర్రె ఆనంద్ కుమార్ చేతులు మీదుగా పార్టీ జెండా దిమ్మను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బర్రె ఆనంద్ కుమార్ మాట్లాడుతూ " ప్రపంచ దేశాల ముందు భారత దేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా సగర్వంగా నిలుపగలిగేలా చేసింది మహోన్నత భారత రాజ్యాంగమే. అలాంటి రాజ్యాంగం అమలు కాబడిన గణతంత్ర దినోత్సవం రోజునే, అణగారిన వర్గాలకు అధికారం అందించాలన్న లక్ష్యంతో "స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్)" ని ఆవిర్భవించుకోవడం రాజ్యాంగంపై తమకున్న అపారమైన గౌరవానికి నిదర్శనమని అన్నారు. రెండు లేదా మూడు జాతులు కలిగిన ఆస్ట్రేలియా దేశానికి రాజ్యాంగం రాయడానికి తొమ్మిది సంవత్సరాల కాలం పట్టింది. కానీ వేల కులాలు మిగతా 2

### సుపరిపాలనను ప్రజలకు

# మరింత చేరువ చేసే ఉద్దేశ్యమే

## జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** సుపరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేసే ఉద్దేశ్యంతో ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని, ఈ కార్యక్రమం ద్వారా అందే ప్రతి అర్జీని నిర్దిష్ట గడువులోగా అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు జిల్లాస్థాయిలో నిర్వహించిన పిజిఆర్ఎస్ జిల్లాస్థాయిలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులను మర్యాదపూర్వకంగా పలకరించి వారి సమస్యలను సావధానంగా విని అందుబాటులో ఉన్న సంబంధిత అధికారులకు వివరించి పరిష్కారానికి చర్యలు గైకొనాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి డిఆర్ఓ రాజకుమారి, డి ఆర్ డి ఏ శివశంకర్ ప్రసాద్, డ్వామా పథక సంచాలకులు మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎస్ త్రినాధరావు కృష్ణ మూర్తి అర్జీదారుల నుండి సుమారుగా 210 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కార కొరకు క్షేత్రస్థాయి అధికారులతో నిరంతర సమన్వయం అవసరమన్నారు. ఆర్జీ అందిన వెంటనే క్షుణంగా పరిశీలించి, సంబంధిత అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకొంటూ నాణ్యతతో పరిష్కరించాలని సూచించారు. పీజీఆర్ఎస్ అర్జీల తోపాటు స్వర్ణాంధ్ర విజన్, రెవిన్యూ సమస్యలు నైపుణ్యాభివృద్ధి తదితరాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాధాన్య పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను ముందు నిలిపేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయి అధికారులను సమన్వయం చేసుకోవాలన్నారు. అర్జీల పరిష్కార ప్రక్రియ పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ప్రతి సమస్యకు నాణ్యతతో అర్జీదారులు సంతృప్తి ధ్యేయంగా పరిష్కరిస్తూ పీజిఆర్ఎస్ నిర్వహణ తీరు పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విపత్తులు నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల సమన్వయంతో మిగతా 2

# ఆర్పిసి కార్యాలయంలో 75వ రిపబ్లిక్ డే జెండా ఆవిష్కరణ

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఆర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు పార్టి అధినేత మేడా శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆర్యాపురంలో గల పార్టి ప్రధాన కార్యాలయం వద్ద రిపబ్లిక్ డే జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేసారు. అనంతరం కామరాజు పార్టి సెక్యూలర్స్ ను ఉద్దేశిస్తు భారతదేశంలో స్వాతంత్ర్య నికి ముందు బ్రిటిష్ అరాచక పాలనకు ,స్వాతంత్ర్యం అనంతరం స్వదేశీ పాలకులు అక్రమాలకు సామాన్యులు వేదిపులకు గురికావటం యాదేచ్చగా జరుగుతుందని , నా భారతదేశంలో హక్కులకు భద్రత లేకపోతుందని ,జాతి సంపద మొత్తం దోపిడీకి గురవుతుందని, పేదరికం రోజు రాజుకు పెరిగి పోతుందని, బిడ్డల భవిష్యత్, భద్రత ప్రశ్నర్ధకంగా మారిందని , స్త్రీలకు, పసి పిల్లలకు భద్రత లేకుండా



పోతుందని , మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించిన మణిపూర్ ఘటన యావత్ భారతదేశం ప్రతిష్టను దిగజారచ్చిందని ఆయన మండి పడ్డారు. స్వచ్ఛమైన పాలన , భద్రత గల సమాజం ,సమ సమానత్వం, హక్కులకు రక్షణ, పేదరికం లేని సమాజం, అంటరానితనం నిర్మూలన ప్రజా ఉద్యమ యోధుడు, హక్కుల సూర్యుడు , విద్యావేత్త, మానవతావాది , మరో స్వాతంత్ర్య పోరాట ఉద్యమ ధీరుడు, నూతన ప్రజాస్వామ్య సిద్ధాంత కర్త , పర్యావరణ రక్షకులు, అనేక ప్రజా సంస్థలకు , కార్మిక సంఘాలకు ప్రదాత, జల కాలుష్య నివారణ ఉద్యమ నేత రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్తాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తోనే సాధ్యం అని , మేడా అంటేనే ఒక నమ్మకం, మేడా అంటేనే ఒక దైర్యం గా ముందుకు సాగుతున్న మా పార్టి సెక్యూలర్స్ భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు గాను, ఫ్రీడమ్ ఫైటర్స్ గాను ఈ చరిత్రలో గొప్ప స్థానం కైవసం చేసుకోవటం ఖాయం అని,విషరాజకీయాలకు తావు లేకుండా ప్రజల కోసం , సమాజం కోసం, రాష్ట్రం కోసం, దేశం కోసం పరితపించే ఏకైక నాయకుడు,ఒకే ఒకడు మన అధినేత మేడా శ్రీనివాస్ అని గర్వాంగా మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## ఎన్నాళ్లీ డోలిమోతలు?

ఒక దేశం అభివృద్ధి చెందటం అంటే ఏమిటి? విద్య, వైద్యం, నివాసం, ఆహారం వంటి ప్రాథమిక అవసరాలు అందరికీ అందుబాట్లో ఉండడం. వీటి లేమి కారణంగా ఏ ఒక్కరూ జీవనానికి ఇబ్బంది పడకుండా బతకడం. కానీ, ఆచరణలో మన అభివృద్ధి అత్యంత అసమంగా ఉంది. కనీస సదుపాయాలు కనీసంగా కూడా అందుబాట్లో లేక మన రాష్ట్రంలోని కొండ ప్రాంతాల్లో, మారుమూల మైదాన గ్రామాల్లో అత్యవసర వైద్య సేవల కోసం జనం అల్లాడిపోతున్న దీనస్థితి దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. డోలీల్లో కూర్చోబెట్టుకొని గర్భిణీలను, బాలింతలను మోసుకొస్తున్న హృదయవిదారక దృశ్యాలు తరచూ చోటు చేసుకోవడం౫% డెబ్బరు ఐదేళ్ల పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం. అన్ని గిరిజన గ్రామాలకు రహదారులు వేస్తామని, డోలీ మోతల అవసరం లేకుండా చేస్తామని మూడు నెలల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ ఇంకా మాట దశలోనే ఉంది. ఈలోగానే ఉత్తరాంధ్రలో ఆరేడు డోలీమోతల సంఘటనలు వెలుగు చూశాయి. అల్లూరి జిల్లాలోని గూడెం కొత్తవీధి మండలం గూనలంక గ్రామానికి చెందిన గర్భిణీ బుధవారం పురిటినొప్పులు పడుతున్న సమయంలో కుటుంబ సభ్యులు ఆమెని ఎనిమిది కిలోమీటర్ల దూరం డోలీలో మోసుకు రావాల్సి వచ్చింది. కొండదారిని దాటి, రోడ్డుకు వచ్చాక అక్కడి నుంచి అంబులెన్సులో చింతపల్లి ప్రభుత్వాసుపత్రిలో చేర్చటం, అక్కడ సహజ ప్రసవం జరిగి, తల్లీబిడ్డలు క్షేమంగా ఉండడం కొంత ఉపశమనం. ఏ సామాజిక, ఆర్థిక తరగతికి చెందిన తల్లికయినా బిడ్డకు జన్మనివ్వడం అనే ప్రక్రియ ప్రాణాంతకంగా మారకూడదు. ఎప్పుడేం జరుగుతుందోనన్న నరకయాతనకు గురి కాకూడదు. కానీ, కొండ ప్రాంతపు గిరిజన తల్లులకు ప్రసవవేదన ప్రాణం పోయేంత దారుణంగా మారిపోతోంది. వైద్యసేవలు అందుబాట్లో లేక, సహజ ప్రసవం జరగక, అత్యవసర స్థితి ముంచుకొచ్చిన సమయంలో మండల కేంద్రాల్లోని ప్రభుత్వాసుపత్రులకు తోడ్కొని పోవటమే పెద్ద గండంగా పరిణమిస్తోంది. నొప్పులు పడుతున్న గర్భిణీకి ఆ పరిస్థితే మహా నరకయాతన. అలాంటి స్థితిలో డోలీలో వేసుకొని, ఎగుడు దిగుడు దారుల్లో, రాళ్లూ రప్పల తోవల్లో, ఎండో వానో చలో వెంటాడే సమయాల్లో తరలించటం ఎంత దుర్భరం! ఎంత దయనీయ దుఃఖభరిత సందర్భం! ఈ దృశ్యాన్ని, దుఃఖాన్ని ఊహించుకుంటేనే మనసు విచలితమైపోతోంది. గిరిజన తల్లులు దశాబ్దాలు తరబడి ఈ బాధనీ, భయాన్ని అనుభవిస్తున్నారు. అనేక వందల సార్లు ఈ అసహాయ స్థితి, ఆర్తనాదమూ పాలకుల దృష్టికి వచ్చినా, చెవికి సోకినా పరిస్థితిని మార్చటానికి చేసింది దాదాపు శూన్యం. దేశంలో ఇప్పటికీ ఏటా 24 వేల మంది తల్లులు ప్రసవ సమయంలో ప్రాణాలు కోల్పోతుండగా, అందులో అత్యధికులు కొండిపాంత నివాసితులే! రెక్కాడితేనే కానీ డొక్కాడని పేద తల్లులే! ప్రతి వెయ్యి మంది నవజాత శిశుమరణాల్లో దేశం సగటు 26 అయితే, 25 మరణాలతో మన రాష్ట్రం 23వ స్థానంలో ఉంది. ఈ పరిస్థితిని చక్కదిద్దుకోవటానికి పాలకులు చాలా చర్యలు చేపట్టాల్సి ఉంది. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్య సేవలు మెరుగుపర్చాలంటే- మైదాన ప్రాంతాల వలె జనాభా సంఖ్యనో, జనసాంద్రతనో పరిగణనలోకి తీసుకోకూడదు. నివాస ప్రాంతాల భౌగోళిక వైవిధ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రాథమిక వసతులు కల్పించాలి. సురక్షిత నీరు లేక, పోషకాహారం అందక అతిసార, విషజ్వరాలు వంటి సాధారణ జబ్బులకు గురై ఏటా వందలాది మరణాలు గిరిజన ప్రాంతాల్లో సంభవిస్తున్నాయన్న వాస్తవాన్ని గుర్తెరగాలి. అప్పటికప్పుడు గంభీరమైన ప్రకటనలు చేసి, ఆ తరువాత మరచిపోయే ధోరణికి పాలకులు స్వస్తి చెప్పాలి. మన్యంలో డోలీ మోతలు లేని విధంగా అన్ని చర్యలూ తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు. హెల్దీ, వెల్దీ, హ్యాపీ స్వర్ణాంధ్రను సాధిస్తామని చంద్రబాబు 2047 విజన్ పత్రంలో స్వప్నావిష్కరణ చేశారు. ఆ కల సంగతి తరువాత. ముందు తగినన్ని నిధులు కేటాయించి, డోలీ మోతల్లేని, అకాల మరణాలు లేని స్థితిని సాధించాలి. నెలకొకసారి ఏజెన్సీలో బస చేసి, సమస్యలను పరిష్కరిస్తానని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఆ దిశగా చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలి. కేంద్రంలోని బిజెపి రకరకాల పేర్లతో గిరిజన ప్రాంతాల్లో మతోన్మాదం చొప్పించే ప్రణాళిక మీద ఎక్కువ శ్రద్ధ చూపుతుంది తప్ప- గిరిజనుల విద్య, వైద్యారోగ్యాల గురించి, కనీస సదుపాయాల కల్పన గురించీ పట్టించుకోవటం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాటలకే పరిమితం కాకుండా గట్టి చేతలను చేపడితేనే మన్యానికి డోలీమోతల వెతలు తప్పుతాయి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## ఆదివాసీలు ఎటు ?

ంలభించే అవకాశం ఉన్నట్లు తేల్చారు. ఈసారి జరిగే ఢిల్లీ ఎన్నికల్లో 44 శాతం మంది దళితులు ఆప్ కే ఓటేయబోతున్నట్లు సర్వే నివేదికలో తెలిపారు. బీజేపీకి 32 శాతం, కాంగ్రెస్ కు మరో 21 శాతం మంది దళితులు అండగా నిలవబోతున్నట్లు తెలిపారు.

## ఆంధ్రా సర్వనాశనం!

కనబరిచినట్లు నీతి అయోగ్ స్పష్టం చేసింది. ఈ నివేదికలో చివరి స్థానంలో ఉన్న పంజాబ్ నిలిచింది. అయితే గతంలో పంజాబ్ మినహా మిగతా రాష్ట్రాల కంటే ఏపీ మెరుగైన పనితీరు కనబరిచేదని గుర్తు చేసింది. కాగా, ఈ నివేదికలో తొలి రెండు స్థానాల్లో ఒడిశా, ఛత్తీస్ గఢ్ దక్కించుకోవడం గమనార్హం. 2014-15 నుంచి 2021-22 మధ్య సగటున 13వ ర్యాంకులో నిలిచిన ఆంధ్రప్రదేశ్ ఆ తర్వాత 17వ స్థానానికి పడిపోయింది. ఖర్చుల నాణ్యత విషయంలో 15, ఆదాయ సమీకరణ, ఆర్థిక హేతుబద్ధతలో 16, రుణ సూచికలో 12వ స్థానాన్ని రాష్ట్రం దక్కించుకుంది. పంజాబ్, ఏపీ, పశ్చిమబెంగాల్, కేరళ తీవ్రమైన ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నట్లు నీతి అయోగ్ వెల్లడించింది. ముఖ్యంగా ఏపీ తీవ్ర ఆర్థిక లోటుతో సతమతమైనట్లు వివరించింది. అప్పులు, వడ్డీ చెల్లింపులు పెరగడం రాష్ట్రానికి ప్రధాన ఆర్థిక సమస్యగా మారినట్లు వెల్లడించింది. మొత్తం వ్యయంలో రాష్ట్ర మూలధన వ్యయం 3.5 శాతానికి పరిమితమైనట్లు తెలిపింది. 2022-23లో చేసిన అప్పుల్లో 4.4% మాత్రమే మూలధన వ్యయానికి ఖర్చుచేసినట్లు వెల్లడించింది. 2018-19 నుంచి 2022-23 మధ్య రాష్ట్ర సొంత ఆదాయ వార్షిక వృద్ధి -6%గా నమోదైనట్లు తెలిపింది. మొత్తం ఆదాయంలో రాష్ట్ర సొంత ఆదాయం 2018-19లో 64% ఉండగా, 2022-23 నాటికి అది 67% చేరినట్లు వెల్లడించింది. సొంత ఆదాయ వృద్ధి రేటు 2018-19లో 17.1% ఉండగా, 2022-23లో అది 9.8%కి పడిపోయింది. 2022-23లో ఆర్థిక లోటు జీఎస్డీపీలో 4శాతం ఉండగా, నిర్దేశిత లక్ష్యం 4.5% లోపే ఉన్నట్లు వెల్లడించింది. రాష్ట్ర విభజన తర్వాత ఈ సూచిలో ఏపీ 2014-15లో 3వ స్థానంలో ఉండగా, 2022-23 నాటికి 17వ స్థానానికి చేరుకోవడం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని తేటతెల్లం చేసిందని వివరించింది. ప్రభుత్వ అప్పులు 16.5%, వడ్డీ చెల్లింపులు 15% శాతం పెరగినట్లు నీతి అయోగ్ వివరించింది. గత ఐదేళ్లలో ఇవి ఏటా సగటున 10 శాతం పెరిగినట్లు నివేదికలో బయటపెట్టింది.

## మోదీ బిగ్ టాస్క్!

తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇందు కోసం సంబంధిత రాష్ట్రాల నేతలను కాంగ్రెస్, బీజేపీ ఢిల్లీలో బాధ్యతలు అప్పగిస్తున్నాయి. ఈ అవకాశం ఆప్ కు లేదు. ఇక, బీజేపీ తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ తో ప్రచారం చేయించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ వారం చివర్లో పవన్ ఢిల్లీ వెళ్తారని తెలుస్తోంది.

**పవన్ ప్రచారం :** ప్రధాని మోదీ పర్యటన ఉండటంతో.. తేదీల ఖరారు పైన ప్రస్తుతం చర్చలు చేస్తున్నట్లు సమాచారం. అదే విధంగా తెలంగాణ బీజేపీ నేతలను రంగంలోకి దించుతున్నారు. ఢిల్లీలో పార్లమెంట్ ఎన్నికల వేళ బీజేపీ వైపే ఓటర్లు మొగ్గు చూపారు. ఇప్పుడు అసెంబ్లీలో కాంగ్రెస్ పోటీ లో ఉన్నా ప్రధానంగా బీజేపీ - ఆప్ మధ్య హోరా హోరీగా ఎన్నికల యుద్ధం కొనసాగుతోంది.

## త్వరలో రాజీనామా..!

అంటూ లోకేష్ మరోసారి వ్యాఖ్యానించారు. పార్టీలో ఒక వ్యక్తి, ఒకే పదవిలో మూడు పర్యాయాలకు మించి ఉండకూడదనేది తన వ్యక్తిగత అభిప్రాయం అని, దీనిపై పార్టీ నేతలతో చర్చించి ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇందులో భాగంగా తాను కూడా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పదవిని వదులుకోబోతున్నట్లు లోకేష్ వెల్లడించారు. అలాగే కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సైతం మూడోసారి ఎంపీ పదవిలో ఉన్నందున, ఈసారి మరో పదవి తీసుకుంటానని తనకు దావోస్ లో చెప్పినట్లు లోకేష్ వెల్లడించారు. అలా జరిగితేనే పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయన్నారు. అలాగే గ్రామ స్థాయి నుంచి పొలిట్ బ్యూరో వరకూ పార్టీలో కొత్త రక్తం వచ్చి చేరుతుందన్నారు.

## రాష్ట్రానికి ఐదేళ్లలో వేల కోట్లు

ప్రభుత్వం ఉదారంగా సాయం చేస్తోందని తెలిపారు. అమరావతి కోసం రూ.15 వేల కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం రూ.11,440 కోట్లు, పోలవరం కోసం రూ.20 వేల కోట్లు ఇచ్చేందుకు ముందుకొచ్చిందని తెలిపారు. ఈ డబ్బును ఆయా పథకాలకే వినియోగిస్తానని సీఎం స్పష్టం చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులను ఇతర పథకాలకు మళ్లించడాన్ని తాను అంగీకరించనని తెలిపారు. గత ప్రభుత్వంలో 94 శాఖల నుంచి నిధులు తీసుకుని దేనికీ బిల్లులు చూపలేదని ఆక్షేపించారు. తమ ప్రభుత్వం నిధులు అడిగితే ముందు తీసుకున్న డబ్బు లెక్క చెప్పమని అడుగుతున్నారని చెప్పారు. ఈ పరిస్థితుల్లో 73 శాఖల నుంచి లెక్కలు తీసుకుని కేంద్రానికి యూసీ (యుటిలిటీ సర్టిఫికెట్లు) సమర్పించినట్లు సీఎం వెల్లడించారు. ఇంకా 21 శాఖల లెక్కలు సమర్పించాల్సివుందన్నారు. ప్రభుత్వమంటే నిరంతర ప్రక్రియగా చెప్పిన సీఎం.. ప్రజలు పనిచేసే ప్రభుత్వాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. నిరంతరం ఓ ప్రభుత్వాన్ని ఆదరిస్తే రాష్ట్రం డెవలప్ అవుతుందని అన్నారు. గుజరాత్ లో 30 ఏళ్లుగా ఒకే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం వల్ల అభివృద్ధిలో దూసుకుపోతోందని అదే సమయంలో పంజాబ్ రాష్ట్రంలో ప్రతిసారి ప్రభుత్వం మారడం వల్ల అభివృద్ధిలో వెనకబడిందని ఉదహరించారు. అదేవిధంగా ప్రభుత్వం తీసుకువచ్చే పాలసీలు కూడా అభివృద్ధికి ఊతమిస్తాయన్నారు. 1978లో చైనా ఆర్థిక సంస్కరణలు తీసుకురావడంతో ప్రస్తుతం సూపర్ పవర్ గా ఆవిర్భవించిందని, అదే సమయంలో ఆర్థిక శక్తిగా ఉన్న రష్యా రాజకీయ సంస్కరణలను ఎంచుకుని కుదేలైందని వివరించారు. గత ఐదేళ్లు దెబ్బతిన్నామని తమకు అవకాశమిచ్చారని, ఐదేళ్ల సమయమంటే సాధారణ విషయం కాదన్నారు. గతించిన కాలాన్ని తిరిగి తీసుకురాలేమని, ఆ ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నుంచి బయటపడాలంటే చాలా కష్టపడాల్సివుందని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల నుంచి ఎలా బయట పడతారని చాలా మంది ఆర్థిక వేత్తలు తనను ప్రశ్నిస్తున్నారని, అన్నింటికీ కాలమే సమాధానమిస్తుందన్నారు. సంపద పెంచి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని మరోమారు స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు.. తాను ఎవరినీ వ్యక్తిగతంగా విమర్శించడం లేదని, వ్యవస్థలను నాశనం చేసిన వారు గొప్పలు చెప్పుకోవడమే ఆశ్చర్యంగా ఉందని పరోక్షంగా మాజీ సీఎం జగన్ ను విమర్శించారు. గత ప్రభుత్వంలో ఓ పద్ధతి ప్రకారం పనిచేస్తే ఇన్ని ఇబ్బందులు ఉండవని గుర్తు చేశారు. బాబు గారు బాగు చేస్తారని ఓటేశామని సామాన్యులు భావిస్తున్నారని, అంతా ప్రస్తుత పరిస్థితులను అవగాహన చేసుకోవాలని కోరారు. సమయం తీసుకున్న ఇచ్చిన హామీలు అన్నీ నెరవేర్చుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఎవరి ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందనేది ప్రజలు గుర్తించాలని కోరారు. డబ్బులిస్తున్నామని చెప్పి ప్రజలను శాశ్వతంగా పేదరికంలోకి నెట్టేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు పది పాలసీలను రూపొందించుకున్నామని, ఆ ప్రకారం ముందడుగు వేస్తామని, త్వరలోనే అన్ని సమస్యలను అధిగమించేలా పనిచేస్తున్నామని సీఎం వెల్లడించారు.

**పథకాలు ఎప్పుడో చెప్పేసిన చంద్రబాబు- అర్థం చేసుకోండి ప్లీజ్..!**

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పథకాలు అమలు చేస్తారని ఎదురుచూస్తున్న లబ్దిదారులకు సీఎం చంద్రబాబు ఇవాళ షాకిచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ పథకాల అమలు ఎప్పుడనేది సంకేతాలు ఇచ్చేశారు. ఇప్పటికే గత వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన పలు పథకాలు కూటమి సర్కార్ లో అమలు కావడం లేదని ఆవేదనతో ఉన్న లబ్దిదారులకు చంద్రబాబు భారీ షాకిచ్చినట్లయింది. ఏపీ ఆర్థిక పరిస్థితి బిహార్ కంటే దిగజారిందంటూ పథకాల అమలుపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ ఉక్కు, అమరావతి, పోలవరం కోసం కేంద్రం ఇచ్చిన నిధులను మళ్లించలేమని తేల్చేశారు. డబ్బులు ఉంటే పథకాల అమలుకు క్షణం కూడా ఆలోచించనని, ప్రజలకు వాస్తవాలు తెలియాలనే ఇవన్నీ చెబుతున్నట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితి పుంజుకోగానే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తామన్నారు. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులపై నీతి ఆయోగ్ ఇచ్చిన ఆర్థిక స్థిరత్వ నివేదికను స్వాగతిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోతే ప్రజలపై పన్నుల భారం పడుతుందన్నారు. అప్పుడు అభివృద్ధికి నిధులు కేటాయించలేని పరిస్థితి ఎదురవుతుందన్నారు. అలాగని అప్పులు చేసి పనులు చేస్తే ఇబ్బందులు పెరుగుతాయన్నారు. అప్పులు చేస్తే తిరిగి చెల్లించే శక్తి ఉండాలని, కానీ రాష్ట్రానికి ఆ పరిస్థితి లేదన్నారు. అందుకే వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వ ఆఫీసులు తాకట్టు పెట్టిందన్నారు. అయినా ఆ డబ్బు ఏం చేశారో తెలియడం లేదన్నారు. గతంలో తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టే పరిస్థితీ లేదన్నారు. వైసీపీ హయాంలో ఎక్కువ వడ్డీకి అప్పులు తీసుకురావడం, మూలధన కేటాయింపులు లేకపోవడం, పన్నుల పెంపు వంటి కారణాలతో రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని సీఎం చంద్రబాబు ఆరోపించారు. అందుకే ఫిస్కల్ ఇండెక్స్ లో రాష్ట్రం 18వ స్థానంలో ఉందన్నారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందని, తలసరి ఆదాయంలో ఇతర రాష్ట్రాలతో పోల్చుకునే పరిస్థితి కూడా లేదని చంద్రబాబు తేల్చిచెప్పేశారు. అయితే ఇచ్చిన హామీల మేరకు పథకాలు అమలు చేసి తీరుతామన్నారు. ప్రజలు ఈ విషయాల్ని అర్థం చేసుకోవాలని చంద్రబాబు కోరారు.

## పార్టీ ప్రధాన లక్ష్యం

వందల మతాలు, విభిన్న సంస్కృతులు, అనేక భాషలు కలిగిన భారతదేశానికి రాజ్యాంగ ప్రతిని ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ కేవలం 141 రోజుల్లోనే అందించారు. అంతేకాకుండా అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, సౌత్ ఆఫ్రికా వంటి అనేక దేశాలలో రాజ్యాంగ నిర్మాతలు రచించిన దానిలో ఏ ఒక్క సవరణ జరగకుండా యధాతధంగా ఆమోదించగా, అత్యంత కష్టతరమైన రీతిలో, అకుంఠిత శ్రమతో బాబాసాహెబ్ రచించిన రాజ్యాంగం పై మాత్రం 7,635 సవరణలు ప్రతిపాదనలు చేసి, 2473 చర్చలు, ఆమోదాలు చేశారు. ప్రతి సవరణ అంశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా ఓర్పు, సహనంతో వివరిస్తూ తన ఆరోగ్యాన్ని, తద్వారా చివరికి తన ప్రాణాల్ని పోగొట్టుకున్నారని అన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన సమయంలోనే ప్రపంచంలో అనేక దేశాలు కూడా స్వతంత్రాన్ని పొందాయి. కానీ అందులో చాలా దేశాలు, ఆర్థికపరంగా, సైనిక పరంగా ఒడిదుడుకులను ఎదుర్కొని, నిట్టనిలువునా కుప్పకూలిపోయాయి. కానీ మన దేశం మాత్రం 75 ఏళ్లు గడుస్తున్న సుస్థిరంగా నిలబడగలిగిందంటే అది కేవలం మన మహోన్నత రాజ్యాంగం గొప్పతనమే. అలాంటి రాజ్యాంగాన్ని, రాజ్యాంగ ఫలాలను సామాన్య ప్రజలకు అందకుండా కుటిల రాజకీయ పార్టీలు, ఆయా పార్టీల నేతలు, వారి ఆధీనంలో ఏర్పడుతున్న ప్రభుత్వాలు నిరంతరం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూనే ఉన్నాయని అన్నారు.

## మరింత చేరువ చేసే ఉద్దేశ్యమే

జియో కోఆర్డినేటర్స్ తో మ్యాపులను రూపొందించాలని ఆదేశించారు. రోడ్లు కాలువలు డ్రైనేజీలు, విద్యా సంస్థలు, వాటర్ ట్యాంకులు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు సైక్లోన్ పునరావాస కేంద్రాలు, కమ్యూనిటీ హాళ్లు, విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు సబ్ స్టేషన్లు, తదితర అంశాలపై మ్యాపులను చిత్రీకరించాలని ఆదేశించారు. ఈనెల 28వ తేదీన మధ్యాహ్నం అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం వద్ద స్వామివారి తిరుకల్యాణోత్సవాలు సంబంధించి జిల్లాస్థాయి అధికారులతో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయి అధికారులు, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 75వ రిపబ్లిక్ డే జెండా ఆవిష్కరణ

చెప్పుకుంటున్నామని పెండ్యాల కామరాజు ప్రసంగించారు. అనంతరం ఆర్టీసీ కార్యకర్తల సారథ్యంలో స్వీట్స్ పంపిణీ చేసి రిపబ్లిక్ డే ఆనందోత్సవాలను పంచుకున్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకున్నారని లంక దుర్గా ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డి వి రమణ మూర్తి ,సిమ్మా దుర్గారావు , దుద్దే సురేష్, వర్ధనపు శరత్ కుమార్ , దుద్దే త్రినాద్ , మేడిచర్ల శ్రీనివాసరావు,కొల్లి సత్యనారాయణ , కారుమూరి యుగంధర్ , కారుమూరి శిరీష , గుడ్ల సాయి దుర్గా ప్రసాద్, బసా సోనియా , మాసా అప్పాయమ్మ , వల్లి శ్రీనివాసరావు, జిత్తుక అప్పన్న తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### కార్మికులు వృత్తి నైపుణ్యాన్ని

## మరింత పెంచుకోవాలి



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఎలక్ట్రీషియన్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక విక్రమ్ హాల్‌లో గోదావరి ఎలక్ట్రికల్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో 6వ వార్షికోత్సవం సందర్భంగా కార్యక్రమాన్ని యూనియన్ అధ్యక్షుడు బొజ్జా రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్‌బాబు విచ్చేసారు. ముందుగా బల్బును కనిపెట్టిన థామస్ అల్వా ఎడిసన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బొజ్జా రామకృష్ణ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం ద్వారా అందాల్సిన సంక్షేమ పథకాలు పూర్తిగా అమలు కావడం లేదని, న్యాక్ శిక్షణ నిలిపివేసారని, డెలివరి సమయంలో ఇచ్చే సహాయాన్ని, పిల్లల స్కాలర్‌షిప్పులు కూడా సరిగ్గా అందడం లేదన్నారు. ఎలక్ట్రికల్ కార్మికులు వృత్తి నైపుణ్యాన్ని మరింత పెంచుకోవాలని సూచించారు. ఏ వృత్తిలో అయినా నైపుణ్యం ఉన్న వ్యక్తికి మాస్టర్ అంటారని, అదే విధంగా కార్మికులందరూ తమలో ఉన్న వృత్తికి ఎప్పటికప్పుడు పదును పెడుతూ మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. లక్కీ డీప్ ప్రైజ్ లు ముఖ్య అతిథులు చేతుల మీదుగా గెలుచుకున్న కార్మిక సోదరులకు అందజేసారు.

ఈకార్యక్రమంలో సెక్రటరీ ఆశపు శ్రీనివాస్,వైస్ ప్రెసిడెంట్ వీరవల్లి గంగా చార్యులు,గౌరవ అధ్యక్షులు వై.సూర్యచంద్రరావు,ఎంవిజివి ప్రసాద్,గౌరవ సలహాదారులు కాకి రవిబాబు,బి.వెంకట కృష్ణారెడ్డి, గంటా సతీష్,ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

### వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో

## పేరాబత్తులకు కూటమి మద్దతు

**భారీ మెజారిటీతో గెలిపించుకుందాం : శాసనసభ్యులు బత్తుల**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** వచ్చే పట్టభద్రులఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిప్రభుత్వం బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అధిక మెజార్టీతో గెలిపించుకుందామని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, ఎన్డీఏ నాయకులు అన్నారు. సోమవారం బూరుగుపూడి గేట్ వద్ద ఉన్న తెదేపా కార్యాలయంలో ఎన్డీఏ నాయకులు ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్డీఏ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీఅభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను అందరికి పరిచయం చేస్తూ, ఎన్డీఏ నాయకులు అందరూ ఏకతపై ఉండి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజమహేంద్రవరం పార్లమెంటరీ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి బలపరిచిన వ్యక్తిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన ఎన్డీఏ నాయకులు అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజానగరం శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,జిల్లా టిడిపి అధ్యక్షులు కె.ఎస్.జవహర్, ఉభయ గోదావరిజిల్లాల పట్టభద్రులఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్,శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి,రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, అడపా వీరబాబు, బదిరెడ్డి దొర, అడ్డాల శ్రీను, సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పిటిసి సభ్యులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రఘుదేవపురంలో మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేసిన ఎంఆర్ పి ఎస్ నాయకులు



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు వచ్చినందుకు ఎం ఆర్ పి ఎస్ నాయకులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బంగారు శేఖర్ మాట్లాడుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు ఇచ్చినందుకుగాను మా యావత్ జాతికి వచ్చినట్లుగా భావిస్తూ ఈరోజు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నట్లుగా భావించి కేకును కటింగ్ చేయడం జరిగిందన్నారు. ఎస్సీ వర్గీకరణలో అలుపెరుగని పోరాటం చేసిన మా నేత మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగ కు మా జీవితాంతం రుణపడి ఉంటామని రానున్న రోజుల్లో మా దళితుల యొక్క హక్కులను దోచుకోవాలనే అగ్రవర్ణాలు గానీ, మనువాదులు గాని, వర్గీకరణ అడ్డుకుంటామని శపథం చేసేవారికి గాని ఏకే 47 లాంటి మందకృష్ణ ఉన్నాడని తెలియజేస్తూ సామాజిక న్యాయ విషయంలో సమానత్వం అందించే నేత మాన్యశ్రీ మంద కృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం ప్రపంచానికి వన్నెతెచ్చే విధంగా ఉందని తెలియజేశారు. మరొక్కసారి ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి ప్రజా హృదయాల విషయంలో పోరాటాన్ని గుర్తిస్తూ పద్మశ్రీ అవార్డు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాన న్నారు. ఈ కార్యక్రమంలో కొప్పాక రాజారావు, కొండ్రు బుజ్జి, కొప్పాక సత్యనారాయణ, బంగారపు శేఖర్, మహేష్, కొప్పాక ప్రవీణ్, పసలపూడి వెంకట్, కుమ్మర సతీష్, ముప్పిడి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన

**సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్**



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్:** ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్ ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లాఎస్పీ నరసింహం ఆదేశాల మేరకు ఉత్తర మండల డిఎస్పి వై శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ప్రధాన రహదారి మీదుగా ఆటో డ్రైవర్లు, విద్యార్థిని విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్య కిషోర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో 50% పైగా హెల్మెట్ ధరించకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వాహనదారులు బయటకు వచ్చేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, సురక్షిత గమ్యం చేరుకోవాలన్నారు. అదేవిధంగా కోరుకొండ ఎస్సై శ్యామ్ సుందర్ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపరాదని, వాహనదారులకు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఫోర్సులో ఉండేటట్టు చూసుకోవాలన్నారు. ఆటో డ్రైవర్లు తమ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదన్నారు. ఈ నిబంధనలను అతిక్రమించిన వారికి భారీ పెనాల్టీలతో పాటు జైలుశిక్షలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ

## రావడం సంతోషదాయకం

**శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ**



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** అణగారిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం సామాజిక సమస్యలపై అవిశ్రాంత యుద్ధం ఫలితంగా మూడు దశాబ్దాల కృషికి ఫలితంగా ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఒక జాతికి దక్కిన న్యాయం. ఇవన్నీ ఒక్కడిగా నిలిచి పోరాడిన మంద కృష్ణ మాదిగ జీవితం ఎందరికో ఆదర్శం. మానవత్వంతో దివ్యాంగులు, గుండె సంబంధిత చిన్నారుల చికిత్సల కోసం విశ్రమించక శ్రమించిన మందకృష్ణ మాదిగకు భారత ప్రభుత్వం ఇచ్చిన గౌరవం పద్మశ్రీ పురస్కారం అని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు ఆదుకోవాలని ఆశిస్తూ మంద కృష్ణ మాదిగకు మనసారా అభినందనలు తెలియజేసిన రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ.

## పాఠశాలలో 'సంవిధాన్ గౌరవ్ అభియాన్'



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మండలంలోని లొల్ల గ్రామంలో ఉన్న పాఠశాలలో బీజేపీ ఆదేశాల మేరకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు శాకా దుర్గా శ్రీనివాస్ ఆధ్వర్యంలో 'సంవిధాన్ గౌరవ్ అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ సీనియర్ నాయకుడు, గ్రామ సర్పంచ్ చాట్రాతి జానకి రాంబాబు, నరాల రాంబాబు తదితరులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత విశేషాలపై అవగాహన కల్పించారు. అనంతరం భారతమాత, అంబేద్కర్ చిత్రపటాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బిల్డింగ్ వర్కర్స్ సెల్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎమ్ శ్రీదేవి, కేవీవీ సాయిరామ్, కోటిపల్లి కృష్ణమాచార్యులు, చిరట్ల సుబ్బారావు , ఈరేళ్ల కృష్ణమూర్తి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అంగర జనార్ధనాచార్యులు, కరుటూరి శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...





కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం / జనవరి/28/2025

www.viswamvoice.com




# ఏ ఎండకా గొడుగు పట్టే కార్మిక నాయకులు వద్దు

## న్యూ రాజమండ్రి ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏ ఎండకా గొడుగు పట్టె కార్మిక నాయకులూ మనకొద్దని, మనకోసం పాటుపడే నాయకులనే అనుసరించాలని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. ది న్యూ రాజమండ్రి ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 7వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే వాసు పాల్గొన్నారు. తూర్పు గోదావరి జిల్లా టీఎన్టియుసి అధ్యక్షులు (మాజీ) ఏపీ స్టేట్ మినిమం వేజెస్ అఫ్ బోర్డ్ మాజీ డైరెక్టర్ నక్కా చిట్టిబాబు, టిడిపి నాయకులు మజ్జి రాంబాబు, మాజీ కార్పొరేటర్ కొయ్యల రమణ, మన్యం నవీన్ ఎలక్ట్రికల్స్ మన్యం నవీన్ కుమార్, సత్య సాయి ఎలక్ట్రికల్స్ శ్రీకాకొల్లు సూర్య మాణిక్యం అతిధులుగా పాల్గొన్నారు. బల్బ్ ను కనుగొన్న థామస్ ఆల్వా ఎడిసన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ వైసిపి ముసుగులో కార్మికులను అడ్డంపెట్టుకుని చేసిన ఆగడాలు చూశామని, ఎవరు అధికారంలో ఉంటె వాళ్ళ జెండా పట్టుకోవడం కాకుండా నిద్రలో లేపినా సరే, నాది తెలుగుదేశం అని గానీ, ఎన్డీయే కూటమి అని గానీ ధైర్యంగా జీవించగలిగేలా ఉండాలని పేర్కొన్నారు. కార్మికులు తమకు ఇష్టమైన పార్టీని అభిమానించడాన్ని తప్పు పట్టరాదని అయితే కానీ ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వాళ్ళు మాకొద్దని ఆయన స్పష్టంచేసారు. కార్మికులు తమకు కోసం పాడుపడే ఇష్టమైన నాయకుణ్ణి ఎంచుకోవచ్చని, అయితే తమకోసం అనునిత్యం పాటుపడే నక్కా చిట్టిబాబు వంటి నాయకులను అనుసరిస్తే మంచిదని ఆయన సూచించారు. కార్మికులకు కట్టే భవనాన్ని అసలు సిసలైన కార్మికులకే అప్పగిస్తానని ఆయన చెప్పారు. నక్కా చిట్టిబాబు మాట్లాడుతూ పూర్వం కరెంట్ లేనపుడు ఇళ్లల్లో దీపాలు వెలిగించేవార్రై, వీధుల్లో సైతం లాంతర్లు పెట్టేవారని గుర్తుచేశారు. అయితే సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రతి ఇంట్లో విద్యుత్ వెలుగులు ఉంటున్నాయని ,ఇందులో కూడా ఎన్నో మార్పులు వచ్చాయని అన్నారు. ఎమ్మెల్యేగా ఆదిరెడ్డి వాసు ఎన్నికయ్యాక అసోసియేషన్ ని బలోపేతం చేసుకుంటూ వెళుతున్నామని అన్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ యాళ్ల శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కోమందురి గణేష్ బాబు, సెక్రటరీ పత్తి మహేష్( శివ), జాయింట్ సెక్రెటరీ మరడ పరశురామ్ (రాము), ట్రెజరర్ బోడకుర్తి గోపాలకృష్ణ (గోపి), గౌరవ అధ్యక్షులు :కోలాటి సువర్ణరాజు ,గౌరవ సలహాదారులు పాలెపు బాలకోటి మహేశ్వరరావు(బాల),స్టాండింగ్ కమిటీ చైర్మన్ చింతపల్లి పోసి, కమిటీ మెంబర్స్ ఎండి గపూర్ బేగ్, కులపాకుల దుర్గాప్రసాద్, కొండపల్లి సతీష్ కుమార్,ఈది బిల్లి సూర్యప్రకాష్, చీకట్ల వెంకటేశ్వరరావు (చిన్ని)పట్టపు నాగ వెంకట గోపాలకృష్ణ, ఆశపు నరేష్, దిగమర్తి చంద్రశేఖర్ (చిట్టి),పల్లా సీతారామాంజనే యులు పవన్,గెద్దా దుర్గాప్రసాద్ (బాబి),తదితరులు పాల్గొన్నారు.

### ఈనాటి మన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు నాటి

# స్వాతంత్ర స(అ)మర వీరుల ప్రాణాల త్యాగ ఫలమే

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈనాటి మన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు నాటి స్వాతంత్ర స(అ)మర వీరుల ప్రాణాల త్యాగ ఫలమేనని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ గుర్తు చేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని గ్రామాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ప్రత్తిపాడు జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు జాతీయ జెండాను ఎగుర వేశారు. విద్యార్థులు జాతీయ గీతాలు, దేశభక్తి గేయాలను ఆలాపించి ఆహుతులు అందరినీ అలరించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక నియోజకవర్గం శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ మన దేశ స్వతంత్ర సమరయోధులు, జాతీయ నాయకుల చిత్ర పటాలకు పూల మాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ ప్రసంగిస్తూ స్వతంత్ర సమరయోధుల త్యాగాలను మరువలేము అన్నారు. మరపురాని వారి పోరాటాలు, త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అన్నారు. ఎందరో మహానుభావులు ఈదేశ స్వాతంత్రం కోసం ఎన్నో కోల్పోయారు అన్నారు. ఈ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను, ఆస్తులను త్యాగం చేసిన మహనీయులు ఎందరో ఉన్నారు అన్నారు. ఏళ్ల తరబడి జైళ్లలో ఉన్నారు. బ్రిటిష్ వారి కొరడా దెబ్బలు తిన్నవారు. బ్రిటిష్ వారి బుల్లెట్లకు బలైన వారు, ఉరికంబానికి వేలాడిన వారూ.... ఇలా ఎందరో త్యాగ ధనులు ఉన్నారు. వారి ధన, ఆస్థి, ప్రాణాల త్యాగ ఫలం. నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచా స్వాతంత్ర్యాలు అన్నారు. స్వతంత్ర భారత దేశం పౌరులకు ప్రవర్తనా నియమావళితో కూడిన రాజ్యాంగాన్ని రచించాలని 1946 లో ఆనాటి రాజ్యాంగ పరిషత్తు సభ్యులు నిర్ణయం తీసుకొన్నారు అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలో ఏడుగగురు సభ్యులతో కూడిన ఒక రాజ్యాంగ రచనా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు నియమించింది అన్నారు. ఫలితంగా డా.బిఆర్.అంబేద్కర్ చేతులు మీదుగా పురుషుడు పోసుకుని రూపుదిద్దుకున్న మహోన్నత భారత రాజ్యాంగం 1950 జనవరి 26 న అమల్లోకి వచ్చింది. మనం అనుభవిస్తున్న ప్రాథమిక హక్కులు, విధులు, ఆదేశిక సూత్రాలు, సామాజిక ప్రయోజనాలు, సేవలు అన్నీ కూడా రాజ్యాంగం ఫలితమే అన్నారు. దీని ప్రాధాన్యతను విశిష్టతను కాపాడుకుంటూ, స్వతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతీ ఏడాదీ క్రమం తప్పకుండా జనవరి 26 న గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించు కుంటున్నాము. ఈ స్వాతంత్ర సమరయోధులు అందరికీ ఘన నివాళులు అర్పించే ఈనాటి కార్యక్రమంలో ఎమ్మెల్యే హోదాలో భాగస్వామ్యం కావడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### హేవలాక్ బ్రిడ్జి ఆధునికీకరణ, రెస్టారెంట్లు,

# టూరిజం స్పాట్‌గా బ్రిడ్జిలంక

## రూ 178 కోట్లతో అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులు.. టెంపుల్ టూరిజం,ఎకో టూరిజం, కల్చరల్ టూరిజం, వెల్ నెస్ టూరిజంలతో సర్క్యూట్ టూరిజంకు పరిశ్రమ హోదా కల్పిస్తూ త్వరలో టూరిజం పాలసీ : పాత్రికేయుల సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**

పర్యాటక రంగ అభివృద్ధి పై ఈ నెల 27వ తేదిన విశాఖపట్నంలో రీజనల్ ఇన్వెస్ట్ మీట్ ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాలో పర్యాటక ప్రాజెక్ట్ లు చేపట్టేందుకు ఈ మీట్ కి పెట్టుబడి దారులను ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆయన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ సుమారు 150 మంది ఇన్వెస్టర్లు కు హాజరు కానున్నారని తెలిపారు. ముందుగా ఆయా నియోజక వర్గాల్లో పర్యాటక ప్రాజెక్టుల గురించి ఎమ్మెల్యేలతో సమావేశమై, వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని ఆతర్వాత పెట్టుబడిదారులతో ముఖాముఖీ సమావేశం అవుతామని ఆయన చెప్పారు. ఇందులో కనీసం 15మందితో ఈ మీట్‌లో ఎం ఓ యు కుదురుతుందని భావిస్తున్నట్లు ఆయన సూచించారు. గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగంలో ఎలాంటి అభివృద్ధి లేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక దీనిపై దృష్టి పెట్టిందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసే దిశ గా అడుగులు వేస్తున్నారు.టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, వెల్ నెస్ టూరిజం, కల్చరల్ టూరిజం లను కలిపి సర్క్యూట్ గా ఏర్పాటుచేసి అభివృద్ధి చేయస్తున్నట్లు ఆయన చెప్పారు. అటవీ మంత్రిత్వ శాఖ చూస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తాను కల్సి ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ దీని గురించి చర్చించి, ఒక సమగ్రమైన టూరిజం పాలసీని తీసుకురానున్నట్లు మంత్రి దుర్గేష్ చెప్పారు. అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు రూ 177 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి దుర్గేష్ చెప్పారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ని ఢిల్లీలో కల్సి పర్యాటక ప్రాజెక్టుల గురించి వివరించామని, అలాగే బెంగుళూరులో జరిగిన వివిధ రాష్ట్రాల టూరిజం మంత్రుల సమావేశంలో కూడా ప్రస్తావించామని ఆయన గుర్తుచేశారు. 178కోట్ల ప్రాజెక్టులో భాగంగా 98కోట్ల రూపాయలతో అఖండ గోదావరి ప్రాజెక్టు ఉంటుందని, మిగిలిన నిధులు కడప జిల్లా గండికోట ప్రాజెక్ట్ చేపడతారని ఆయన తెలిపారు. అఖండ గోదావరి ప్రాజెక్ట్ లో భాగంగా హేవలాక్ బ్రిడ్జి అభివృద్ధి, ఘాట్ ల అభివృద్ధి, ఉన్నాయని ఆయన తెలిపారు. 2. 7కిలోమీటర్ల నిడివిగల హేవలాక్ బ్రిడ్జి 48అడుగుల వెడల్పుతో 52స్థంబాలు ఉన్నాయని, 18వ స్థంభం నుంచి వివిధ అభివృద్ధి పనులు ప్రతిపాదించగా అనుమంతి లభించిందని మంత్రి దుర్గేష్ వివరించారు. రెస్టారెంట్లు, వంటివి అభివృద్ధి చేసి, బ్రిడ్జిని అనుకుని ఉన్న బ్రిడ్జి లంకను టూరిజం స్పాట్ గా చేయాలన్నదే ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. బోటింగ్ కూడా ఏర్పాటుచేసి, అన్ని ఘాట్ లను చూస్తూ నదీ విహారం ఉండేలా కూడా చేయనున్నట్లు ఆయన సూచించారు. గోదావరి జలాల శుభ్రం చేయడం కూడా ఇందులో భాగమని ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు కూడా గోదావరిని కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని, అప్పుడే ఫలితం కన్పిస్తోందని ఆయన అభిప్రాయ పడ్డారు. అన్నవరం టెంపుల్ అభివృద్ధికి రూ 25కోట్ల తో టెండర్ల ప్రక్రియను జరుగుతోందని మంత్రి దుర్గేష్ చెప్పారు.పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా అహోబిలం, నాగార్జున సాగర్ లను ఒక్కొక్క ప్రాజెక్ట్ కు రు. 25 కోట్ల తో అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు. త్వరలో రు. 100 కోట్లతో సూర్య లంకను పర్యాకంగా అభివృద్ధి చేస్తామన్నారు. టూరిజంలో పెట్టుబడి పెట్టేందుకు వీలుగా దీనికి పరిశ్రమ హోదా కల్పించి రాయితీలను అందించాలని ప్రభుత్వం యోచిస్తోందని ఆయన చెప్పారు. ఆ దిశగా 2025-29 కొత్త టూరిజం పాలసీ కూడా రాబోతోందని ఆయన తెలిపారు. పర్యాటక రంగం అభివృద్ధి కోసం పబ్లిక్, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళుతున్నట్లు ఆయన చెప్పారు. రాబోయే రోజుల్లో మారేడుమిల్లి ప్రాంతాన్ని పర్యాటక రంగంలో అభివృద్ధి చేస్తామని, భద్రత ప్రమాణాలను మరింత మెరుగుపరచడం ద్వారా పాపికొండలు విహారయాత్ర మరింత సాఫీగా సాగేలా చూస్తామని ఆయన చెప్పారు. రాబోయే ఐదేళ్లలో పర్యాటక రంగాన్ని అగ్రగామిగా తీసుకెళ్లే దిశగా అమరావతి రివర్ ఫ్రంట్ అంత పర్యాటక ప్రాజెక్టు గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా ఉన్నారని మంత్రి దుర్గేష్ తెలిపారు. వియత్నాం, కెనడా, ఆస్ట్రేలియా దేశాలనుంచి పర్యాటక రంగంలో పెట్టుబడులకు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. అలాగే తాజ్,ఒబెరాయ్ ఐఆర్సిటిసి సంస్థలు ముందుకు వస్తున్నాయని మంత్రి దుర్గేష్ చెప్పారు. ఇందులో ఒబెరాయ్ సంస్థ 5ప్రాజెక్టులకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ, ఒప్పందం చేసుకుందని తెలిపారు. ఇక సినిమా రంగానికి సంబంధించి తరచూ రేట్లకు సంబంధించి జీవోలు ఇవ్వడం , కొందరు కోర్టుకి వెళ్లడం వంటి నేపథ్యంలో ప్రభుత్వం యోనిఫామ్ గా ఒక పాలసీ తీసుకు రావాలని భావిస్తోందని త్వరలోనే ఇది కార్యరూపం దాలుస్తుందని మంత్రి దుర్గేష్ చెప్పారు. అలాగే నిర్మాతల మండలి, మా అసోసియేషన్ ,టెక్నీషియన్స్ తో సమావేశం నిర్వహించి రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకుంటామని ఆయన చెప్పారు. శిక్షణ సంస్థలు, షూటింగులకు అనువైన ప్రదేశాల్లో పెట్టుబడులు వంటి విషయాలపై కూడా చర్చిస్తామన్నారు.

### కాకినాడ 37 వ డివిజన్‌లో

# కోతుల బెడద నివారించాలి

## కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో సిపిఎం వినతి



**కాకినాడ,కలెక్టరేట్, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ 37 వ డివిజన్ కచేరిపేట, అంబేద్కర్ భవన్ పరిసర ప్రాంతాల్లో కోతులు బెడద నివారించాలని సోమవారం సిపిఎం కచేరిపేట శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ లో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ గత చాలా కాలంగా 37 వ డివిజన్ లో కోతుల వల్ల ప్రజలు ముఖ్యంగా మహిళలు, చిన్నారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సామాన్య కుటుంబాల వారు వండుకున్న ఆహార పదార్థాలు కోతులు తీసుకుపోతున్నాయని తెలిపారు. నగర పాలక సంస్థ పాలకవర్గం ఉన్నప్పుడు కోతుల సమస్యపై చర్చ కూడా జరిగిందన్నారు. అయినా పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా కోతుల బెడద నివారించాలని కోరుతున్నామన్నారు. దీనిపై డిఆర్ఓ వెంకట్రావు స్పందిస్తూ అటవీ అధికారులను పిలిచి కోతులను ఏజెన్సీ ప్రాంతానికి తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కచేరిపట శాఖ కార్యదర్శి కె. నాగజ్యోతి, సభ్యులు భూలక్ష్మి, గౌరి తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్, థియరీ పరీక్షలను

# పగడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అమలాపురం జనవరి 27: ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రాక్టికల్, థియరీ పరీక్షలను పగడ్బందీగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు గావించాలని జిల్లా జా యింట్ కలెక్టర్ టి నిషాంతి కమిటీ సభ్యులకు సూచించారు సోమవారం ఇంటర్మీడియట్ బోర్డు ఎగ్జామినేషన్ జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహిం చారు. మార్చి 2025 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు లైన్ విభాగాల అధిపతుల సమన్వయం తో ప్రశాంత వాతావరణం లో ఎటువంటి పేపర్ లీకేజ్ లకు మాల్ ప్రాక్టీ సులకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు, ప్రాక్టికల్ థియరీ నిష్పక్షపాతంగా, శాంతి యుతంగా క్రమబ ద్ధంగా నిర్వహించా లన్నారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మూడు దశల్లో నిర్వహించబడ తాయన్నారు. జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 10 నుంచి 20వ తారీకు వరకు ఒకేషనల్ ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 5 నుండి 20వ తారీకు వరకు రెండు సెషన్స్ లో నిర్వహించబడతాయన్నారు ఒక సెషన్ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరొకటి మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తారన్నారు సీసీ కెమెరాలు పరివేక్ష ణలో ప్రాక్టికల్ థియరీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు జనరల్ ప్రాక్టికల్ కొరకు 60 కేంద్రాలు వోకేషనల్ ప్రాక్టికల్ కొరకు 41 కేంద్రాలు కేటాయించి నట్లు తెలిపారు. పాఠ్యాంశ పరీక్షలు కొరకు జిల్లాలో 12 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒక ఎయిడెడ్ జూనియర్ కళాశాల రెండు సోషల్ వెల్ఫేర్ 25 ప్రైవేట్ అనైడేడ్ వెరసీ 40 కేంద్రాలు కేటాయించి నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా జనరల్ ఒకటి రెండు సంవత్స రాల సంబంధించి రాత పరీక్షలు 22, 258 మంది ఉండగా ఒకేషనల్ కు సంబంధించి రెండు సంవత్సరాలకు కలిపి 5,055 మంది విద్యార్థు లు ఉన్నారన్నారు . పరీక్షలు నిర్వహణ కొరకు కంట్రోల్ రూమ్ హై పవర్ కమిటీ జిల్లా స్ట్రాంగ్ రూము జిల్లా రిసెప్షన్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం స్టోరేజ్ పాయింట్ బందోబస్తు ఏర్పాట్లు స్పాట్ వాల్యూషన్ క్యాంపులు, శాంతిభద్ర తల పరిరక్షణకు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయడంతో పాటు వారి సహకారంతో పరీక్షా కేంద్రాల చుట్టుప క్కల జిరాక్స్ సెంటర్లను పరీక్ష సమయంలో మూసి వేయించడం జరుగుతుం దన్నారు సున్నితమైన పరీక్షా కేంద్రాలు ఉన్నచోట అదనపు బందోబస్తు కల్పించడం జరుగుతుం దన్నారు వైద్య సిబ్బంది ఫస్ట్ ఎయిడ్ క్యాంపులను నిర్వహించాలని పంచా యతీ మున్సిపల్ అధికారులు త్రాగునీరు పారిశుధ్య ఏర్పాటు చేయాలని ట్రాన్స్కో వారు నిరంతరాయంగా విద్యు త్ సరఫరాను కొనసాగిం చాలని ఆదేశించారు రాత పరీక్షలు మార్చి ఒకటో తేదీ నుండి 20వ తేదీ వరకు జరుగుతాయ న్నారు ఏపీఎస్ఆర్టీసీ వారు రెసిడెన్షియల్ పాఠశాల వద్ద రద్దీ కలిగిన పరీక్షా కేంద్రాల రూట్లులో బస్సులు నడపాలని ఆదేశించారు. ప్రతిరోజు రాత పరీక్ష పేపరు మీడియా%శీ% ,సబ్జెక్టులు వారీగా లాటరీ విధానం లో ఎంపిక చేయబడు తుందని తెలిపారు కమిటీ అధికారులకు ఏవైనా రిక్వైర్మెంట్లు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ వారికి నివేదిస్తే ఆయా శాఖల ద్వారా వాటిని సమకూరుస్తారని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి ఇంటర్మీడియట్ బోర్డు కన్వీనర్ వి సోమశేఖర రావు, కమిటీ సభ్యులు డిఎంహెచ్వో దుర్గారావు దొర, ఆర్టీసీ మేనేజర్ శ్రీనివాసు పోలీస్ అధికారి, ట్రాన్స్కో ఈ ఈ రవికుమార్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

### 'రియల్ వ్యాపారం'

# పేరిట కుచ్చుటోపీ



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో ఓ వ్యాపారి కుచ్చుటోపీ పెట్టాడు. పెట్టుబడుల పేరుతో ప్రజల నుంచి రూ.4.50 కోట్లు వడ్డీకి తీసుకుని ఉడాయించాడు. ఈ ఘటన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం మాచవరంలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మాచవరంలోని పల్లపు వీధి, రామాలయం సమీపంలో నివాసం ఉంటున్న కర్రి వెంకట్ రెడ్డి అలియాస్ దత్తుడు దొరబాబు స్థానికులు నమ్మకంగా ఉండేవాడు. ఆ తర్వాత తమకు తెలిసిన వారికి కాకినాడలోని డీమార్ట్ సమీపంలో భూములు ఉన్నాయని నమ్మించాడు. కాకినాడ మున్సిపాలిటీలో ఒక ఉద్యోగితో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నానని చెప్పుకొచ్చాడు. అయితే అతడికి పెట్రోల్ బంక్‌తో పాటు ఇతర వ్యాపారాలు కూడా ఉన్నాయని చెప్పాడు. దీంతో మాచవరంతో పాటు అనపర్తి మండంలోని పులుగుర్త గ్రామాలకు చెందిన దాదాపు 45మంది రైతులతో పాటు పలువురు నుంచి రూ.4.50కోట్లు వడ్డీకి తీసుకున్నాడు. రైతుల నుంచి నగదును తీసుకొని 3 నెలలు గడిచిన తిరిగి చెల్లించకపోవడంతో సంబంధిత గ్రామ పెద్దలతో చర్చించిన ఫలితం రాలేదు. దీంతో తాము మోసపోయినట్లు బాధితులు అతడి ఇంటి ముందు ధర్నాకు దిగారు. తమ దగ్గర తీసుకున్న డబ్బులు తిరిగి ఇప్పించాలని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు బాధితుడి నుంచి తమ నగదును ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బాధితులు తెలిపారు.

4

మంగళవారం 28/జనవరి/2025
www.viswamvoice.com

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY





## ఎస్సీ ఎస్టీ జర్నలిస్టుల
# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- జిల్లా ప్రధాన కార్యదర్శి భరత్‌కుమార్**

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్స్ అండ్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తనను రాష్ట్ర అధ్యక్షులు కె.శివ భాగ్యరావు నియమించినట్లు ఖండవిల్లి భరత్ కుమార్ ఆదివారం స్థానిక మీడియాకు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఎస్సీ ,ఎస్టీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తనను ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.



## ఎ.కె.ఎన్.యు. పిడిసిఎంఎ
# వైస్ ప్రెసిడెంట్‌గా విద్యానిధి నాయుడు ఎన్నిక

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఈరోజు జరిగిన నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ ప్రయివేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాల జనరల్ బాడీ ఎన్నికల్లో అమలాపురం పట్టణానికి చెందిన విద్యానిధి డిగ్రీ కళాశాల చైర్మన్ ఆకుల బాపన్న నాయుడు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రయివేట్ అనుబంధ కళాశాలల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నాయుడు తెలిపారు. కార్యక్రమంలో ఆదిత్య శేషారెడ్డి, గంధం నారాయణరావు, ప్రగతి రాజా, మోడ్రన్ జి..వి.రావు, విద్యానిధి కళాశాలల ప్రిన్సిపాల్స్ సుధీర్‌బాబు, సుబ్బారెడ్డి తదితరులు నాయుడును అభినందించారు.

# ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఏఎంవో రాంబాబు..



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఉత్తమ సేవా పురస్కారాన్ని సమగ్ర శిక్షా అకడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు అందుకున్నారు. ఆదివారం అమలాపురం జీఎంసీ బాలయోగి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని రాంబాబు అందుకున్నారు. సమగ్ర శిక్షా ద్వారా ఉపాధ్యాయులకు వివిధ రకాల వృత్యంతర శిక్షణలను సమర్ధవంతంగా అందించడం, సమగ్ర శిక్షా ద్వారా విద్యా కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు రాంబాబును ఈ అవార్డుకు ఎంపిక చేశారు. జిల్లా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న ఏఎంవో రాంబాబును జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా, డీవైఈవోలు జి.స్రూర్యప్రకాశం, పి.రామలక్ష్మణమూర్తి, జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం, సెక్టోరల్ అధికారులు బీవీవీ సుబ్రహ్మణ్యం, డి.రమేష్‌బాబు, డాక్టర్ ఎంఏకే భీమారావు, ఎంవీవీ సత్యనారాయణ, డీఈవో కార్యాలయ ఏడీలు ఎన్.సురేష్, నాగేశ్వరరావు తదితరులు అభినందించారు.

# స్వర్ణాంధ్ర -2047 సాధనకు ఇది తొలి మెట్టు

**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్**



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బృందం నాలుగు రోజులపాటు దావోస్ విస్తృత పర్యటనల ద్వారా రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. భారీ పెట్టుబడులు ఆకర్షణ, స్వర్ణాంధ్ర - 2047 లక్ష్యంగా చేపట్టిన ఈ పర్యటనతో దిగ్గజ పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రకు తరలి వస్తారని మంత్రి సుభాష్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచి, రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై సుదీర్ఘ చర్చలు జరిగిన నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి చెందటం ఖాయమని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. దావోస్‌లో వివిధ వాణిజ్య రంగాలకు చెందిన 15 దిగ్గజ కంపెనీలతో జరిగిన చర్చలు ఫలప్రదం కానున్నాయని అన్నారు.ప్రపంచ దిగ్గజ సంస్థలైన స్విస్ మెన్,ఓర్లీ కాన్, ఆంగ్స్ ఫిస్టర్, స్విస్ టెక్స్ టైల్స్ సీఈఓ లతోనూ, రవాణా రంగంలో గుర్తింపు పొందిన మెర్సక్ సంస్థ, డేటా సెంటర్లు, హిస్కో కంపెనీ, దక్షిణ కొరియాకు చెందిన ఎల్జి కమ్, కాల్స్ బర్గ్ గ్రూప్, ఆర్స బార్ మిట్టల్ గ్రూపు, గూగుల్ క్లౌడ్, పెట్రోనస్, పెప్సికో, హిందుస్థాన్ యూని లీవర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్, బిసి వరల్డ్ ప్రతినిధులతోనూ జరిపిన సుదీర్ఘ చర్చలు సఫలీకృతం కాగలవని మంత్రి అన్నారు. కొత్త పారిశ్రామిక విధానాల్లో సౌలభ్యత, రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి దారులకు ఇచ్చే ప్రోత్సాహాలు తదితర వెసులుబాటు సౌకర్యాలు రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకు వస్తాయని మంత్రి సుభాష్ వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, నిరుద్యోగ నిర్మూలన లక్ష్యంగా అలుపెరగని కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కు మంత్రి సుభాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ది స్టేట్ కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా దుర్గా మల్లేశ్వర స్వామి కార్పెంటర్ చేతి వృత్తులసంక్షేమ సేవా సంఘం జిల్లాఅధ్యక్షులు దేవాదుల సూర్య నారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆల్డా చైర్మన్ యాళ్ల దొర బాబు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, వారిచే ది స్టేట్ కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినది, ఆల్డా చైర్మన్ మాట్లాడుతూ కార్పెంటర్ సోదరులు అంకితభావంతో పని చేయాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాలను కార్పెంటర్ సోదరుల సద్వినియోగం చేసుకోవాలని, కార్పెంటర్ యూనియన్లకు అండదండలుగా ఉంటామని, జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్య నారాయణమూర్తి మాట్లాడుతూ జిల్లా కార్పెంటర్ యూనియన్‌కు స్థలంఏర్పాటు చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో గున్నేపల్లి భీమశంకరం, బిజెపి మండపేట అసెంబ్లీ కన్వీనర్ కె.వి.వి.సాయిరాం, ఉప్పలగుప్తం మండల బిజెపి అధ్యక్షుడు నల్లా సత్తిబాబు, బిజెపి సీనియర్ నాయకులు సుంకర సాయి, తోరం గౌతం, పితానిబేబీరావు, కొనుకు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని కలిసిన కేవీపీస్ నాయకులు

**- దళితుల సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు అభివృద్ధి కోరిన కేవీపీస్**
**- ఎమ్మెల్యేని సత్కరించిన కేవీపీస్ నాయకులు**



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డా.బి.అర్.అంబెద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాల్లో తనదైన సురుకైన పాత్ర పోసిస్తూ సూర్యోదయ తూర్పు కోనసీమ సాగర తీర ప్రాంత అందాలను కనువిందు గావించే ఎస్. యానాం సముద్ర తీరాన్ని ప్రత్యేక పర్యాటక కేంద్రప్రాంతంగా తీర్చిదిద్ది దేశ నలుమూలల డా.బి.అర్. అంబెద్కర్ కోనసీమ జిల్లా ఖ్యాతిని పెంచాలని శ్రమిస్తున్న అమలాపురం నియోజకవర్గం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావుని సోమవారం కెవిపిఎస్.జిల్లా కమిటీ తరుపున కన్వీనర్ శెట్టిబత్తుల తులసి దుర్గారావు, సీనియర్ దళిత నాయకులు దేవగుప్తం సర్పంచ్ సాధనాల వెంకట్రావు, అడ్వాకెట్ కెవిపిఎస్ లీగల్ అడ్వాజర్ యాలంగి సత్యనారాయణ. గోడిలంక టీడీపీ గ్రామ కమిటీ సభ్యులు వేగిరాజు సుబ్బరాజు ( శ్రీనురాజు ) కెవిపిఎస్ .మండల కన్వీనర్ గెడ్డం విజయ్ కుమార్ గోసంగి హేమంత్ మర్యాదపూర్వకంగా శాసన సభ్యులు ఆనందరావుని అమలాపురం పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. తదుపరి సీనియర్ నాయకులు చేతులు మీదుగా దుస్సాలువాతో ఎమ్మెల్యే ని సత్కరించి ఫొటో మెమెంటో ద్వారా ఎమ్మెల్యే కి అభినందనలు తెలియజేయ్యడం జరిగింది.

# పశు ఆరోగ్య శిబిరం.. లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం

**- పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందరావు - పలువురికి బహుమతులు అందజేత**



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం డి.రావులపాలెం గ్రామము సూర్య బిల్డింగ్ నందు శాసనసభ్యులు అమలాపురం నియోజకవర్గం అయితాబత్తుల ఆనంద రావు పశు ఆరోగ్య శిభిరం మరియు లేగ దూడల ప్రదర్శన కార్యక్రమమును సోమవారం ప్రారం భించారు. ఈ కార్యక్రమము నందు ఎమ్మెల్యే ఆనందరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నూతనముగా ఏర్పడిన ప్రభుత్వము రాష్ట్రంలోని పశు పోషకులకు అత్యధిక ప్రదాన్యత ఇస్తుందని, పశు పోషణ ఖర్చులు తగ్గించడానికి మరియు ఆర్దిక అండను కలగచేయడానికి పశు సంవర్ధక శాఖ ద్వారా అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలియపరిచారు. లేగ దూడల ప్రదర్శ న కార్యక్రమమును తిలకించి మొదటి బహుమతిని ఒంటెద్దు స్వామినాయుడు ఆవుదూడకు, రెండవ బహుమతిని తిక్కా లక్ష్మణస్వామి గేదె దూడకు, మూడవ బహుమతిని బొబ్బిలి సత్యనారాయణ ఆవుదూడకు మరియు లేగ దూడల ప్రదర్శన కార్యక్రమములో పాల్గొన్న రైతులకు పాల కేనలతో పాటు కాల్షియం, లివర్ టానిక్ మరియు నట్టల నివారణ మందు ఉచితముగా బహుమతిగా అందచేసినారు. ఈ శిభిరములో 232 పశువులకు టీకాలు, నట్టల నివారణ మందులు, చూడి పరీక్షలు, గర్భకోశ సమస్యలు, పేడ పరీక్షలు డా,, కొమ్మా వెంకటరావు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, డా,, విజయరెడ్డి సహాయ సంచాలకులు, డా,, మేడిద నారాయణ రావు అల్లవరం మండల పశు వైద్యాధికారి, డా,, శివతేజ ఎమ్.ఏ.విసి, కటికిరెడ్డి శివనాగేంద్ర ఏ హెచ్ ఏ డి.రావులపాలెం మరియు సిబ్బంది చికిత్సలు అందించినారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ ఉండ్రు భగవాన్ దాస్ ,ఎంపీపీ ఇళ్ల శేషగిరి దెందుకూరి సత్తిబాబు రాజు క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, తిక్కా శేషుబాబు ఎంపీటీసీ , ఈసుకోను సాంబశివరావు టీడీపీ గ్రామ కమిటీ అద్యక్షులు మరియు వార్డు మెంబర్, తిక్కా శ్రీరామమూర్తి జనసేన గ్రామ కమిటీ అద్యక్షులు, ఆకుల లక్ష్మణరావు మాజీ . సర్పంచ్, నల్లా నాగరాజు మాజీ . ఎంపీటీసీ,తిక్కా వెంకట ప్రసాద్, వేగిరాజు వెంకట సత్యనారాయణ రాజు రైతు అధ్యక్షులు అమలాపురం నియోజకవర్గం, లక్ష్మణరావు ఇంచార్జ్ ఎంపీడీఓ అల్లవరం మండలం, పి.సాయిబాబు ఇంచార్జ్ పంచాయితీ సెక్రెటరీ మరియు రైతులు, పశు సంవర్ధక శాఖ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న లేగ దూడల ప్రదర్శన



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని చెల్లూరు గ్రామంలో సోమవారం నిర్వహించిన లేగ దూడల ప్రదర్శన ఆకట్టుకుంది. ఏపీ పశుగణాభివృద్ధి సంస్థ ఆర్థిక సహాయంతో డాక్టర్ బి విజయ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి పశువర్ధక శాఖ ఏడీ అనిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'పెయ్యదూడలు పుట్టాలి- రైతన్నకు లక్ష్మీ కళ పట్టాలి' అనే ఉద్దేశంతో లింగ నిర్ధారిత వీర్యం ద్వారా రైతులకు కావాల్సిన మేలైన పెయ్య దూడలను పుట్టించడం వంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. మొదటి బహుమతి ముత్యాల రామయ్య చౌదరి, ద్వితీయ బహుమతి ముత్యాల వీర వెంకట సత్యనారాయణ మూర్తి, తృతీయ బహుమతి పంపన రాజేశ్వరరావులకు దక్కాయి. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలికి రాఘవ, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు చుండ్రు వీర్రాజు, మాజీ సర్పంచ్ నూనె శ్రీదేవి, మాజీ వైస్ ఎంపీపీ దేవు శ్రీను, రైతులు పాల్గొన్నారు.

# నర్సరీల రారాజు పళ్ళ వెంకన్న

**- డిగ్రీ కళాశాలలో బొటానికల్ గార్డెన్ ప్రారంభం**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నర్సరీ రంగ పితామహుడు పల్ల వెంకన్న మెమోరియల్ బొటానికల్ గార్డెన్ ,పల్ల వెంకన్న విజిటర్స్ గార్డెన్ లు సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ టివికె శ్రీనివాసరావు ప్రారంభించారు.పల్ల వెంకన్న చారిటబుల్ ట్రస్టు ద్వారా సుమారు రూ 2 లక్షల విలువ చేసే మెడిసినల్ ప్లాంట్స్,పూల,పండ్ల మొక్కలను గార్డెన్ కు అందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ట్రస్ట్ సభ్యులు పల్ల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తన తండ్రి పల్ల వెంకన్న చిన్న తనంలో పోలియో బారిన పడి రెండు కాళ్ళు చచ్చుబడి పోయినా కర్ర సాయంతో కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకూ తిరిగి వివిధ రకాల మొక్కలను సేకరించి సేద్యం చేసి కొన్ని వందల ఎకరాల్లో నర్సరీ రంగాన్ని విస్తరింపజేసిన రారాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మారేడుబాక సర్పంచ్ మటపర్తి గోవిందరాజులు, పల్ల వెంకన్న ట్రస్ట్ సభ్యులు పల్ల వీర వెంకట సత్యనారాయణ మూర్తి, పాటంశెట్టి శ్రీనివాస చక్రవర్తి, పల్ల వినయ్ కుమార్, పాటం శెట్టి మైత్రేయ, తాడాల ఆదినారాయణ , కళాశాల అధ్యాపకులు కిరణ్ కుమార్, శ్రీనివాస రావు, డా.నెహ్రూ నాయక్, గోపాలకృష్ణ, సుందర్, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

**- ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేక డ్రైవ్ - చైర్‌పర్సన్ రాణి**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పేర్కొన్నారు.మండపేట పట్టణం 27,28వ వార్డులు రామచంద్రుడు కాలువ వెంబడి ఉన్న మట్టి దిబ్బలు, పిచ్చి మొక్కలను తొలంగించే పనులను చైర్ పర్సన్ రాణి సోమవారం పరిశీలించారు. పట్టణంలో అన్ని వార్డుల్లో ఉన్న మట్టి దిబ్బలను తొలగించాలని ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం. సత్తిరాజును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీలం దుర్గ, వైస్సార్సీపీ నాయకులు మొండి మురళి, మేస్త్రిలు సందక మహేష్, వెంకట్రావులు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి రీత్యా నిబద్దత కలిగిన అధికారి కృష్ణమోహన్

**- అల్లవరం ఎంపీడీవో కృష్ణమోహన్ వెంటనే విధులకు హాజరు కావాలి**
**- కూటమి నాయకులు డిమాండ్**



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ వద్ద అల్లవరం మండలం ఎంపీడీవో కృష్ణమోహన్ వెంటనే విధులకు హాజరుకావాలని అల్లవరం మండలం కూటమి నాయకులు కలెక్టరేట్ వద్ద సోమవారం నిరసన తెలియజేశారు.తెలుగుదేశం పార్టీ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం కె మాట్లాడుతూ అనారోగ్య రీత్యా సెలవు పై ఇంటికి వెళ్లిన ఎంపీడీవో కృష్ణమోహన్ పై కాంట్రాక్టర్లు కొంతమంది అధికారులతో, రాజకీయ నాయకులతో, అసత్య ప్రచారాలు చేయిస్తూ విధులకు రాకుండా అడ్డుకుంటున్నారని, ఆవేదన వ్యక్తం చేసారు.అల్లవరం గ్రామంలో నివాసం ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్న ఏకైక ఎంపీడీవో కృష్ణమోహన్ అని అటువంటి అధికారి ఉండడం వల్ల మండలం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని కూటమి నాయకులు తెలిపారు. గతం లో ఎంతమంది ఎంపీడీఓ అల్లవరం లో పని చేసిన కానీ కృష్ణ మోహన్ లా ఏ అధికారి పని చేయలేదని అలాంటి అధికారి అల్లవరం మండలానికి కావాలని అల్లవరం మండలం గ్రామ ప్రజలు, కూటమి నాయకులు తెలియజేశారు. కృష్ణ మోహన్ వెంటనే విధులకు హాజరు కావాలని ఆయనని ఎవరు అడ్డుకుందామని చూసినా ఎదురుకుంటామని కూటమి నాయకులు తెలియచేసారు.

# మెండుగా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఘనత

**- చంద్రబాబు హయాంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఆంధ్రప్రదేశ్**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకూ అయిదు లక్షల కోట్ల రూపాయల పట్టుబడుల సాధన జగన్ అయిదేళ్ల పాలనలో దావోస్ లో ఆంధ్రాకు దక్కని గౌరవం దావోస్ గడ్డకట్టే చలిలో రాష్ట్రం కోసం ఐటీ మంత్రిగా లోకేష్ నిరంతర కృషి

**నాడు యువగళంతో రాష్ట్ర భవిష్యత్తు కోసం లోకేష్ కృషి**

లోకేష్ యువగళం పాదయాత్ర నేటికీ రెండేళ్లు ఎమ్మెల్యే సత్యానందరావు ఆంధ్రా అభివృద్ధికి,ఉద్యోగ కల్పనకు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడే రాష్ట్రానికి పెద్ద పరిశ్రమ అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేట మండలం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో, పరిపాలనలో అనుభవం మెండుగా ఉన్న చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకూ అయిదు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. ఆనాడు లోకేష్ చేసిన పాదయాత్రలో ప్రతి నియోజకవర్గం నుంచి ఎన్నో విషయాలు తెలుసుకున్నారని కష్టాలు పడుతున్న ప్రజలకు భరోసా ఇచ్చి అందరికీ అండగా నిలిచారని కొనియాడారు. విద్యా శాఖ మంత్రిగా తన శాఖలో వినూత్న మార్పులు తెస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తున్నారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పెట్టబడుల వేటలో కృషి చేస్తూ లోకేష్ యువశక్తిగా నిలుస్తున్నారని సత్యానందరావు పేర్కొన్నారు.



## ఉత్తమ లైబ్రేరియన్‌గా కవి కొండల

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లా ఉత్తమ గ్రంథాలయ పాలకుడిగా ఏలేశ్వరం లైబ్రేరియన్ కవికొండల సత్యనారాయణ ఎంపికయ్యారు. ఈ మేరకు కాకినాడలో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సాగిలి, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ చేతులమీదుగా ఆయన అవార్డును అందుకున్నారు. సత్యనారాయణ ఏలేశ్వరం లైబ్రరీ భవనాన నిర్మాణంలోనూ, లింగంపర్తి లో పనిచేస్తూ లింగంపర్తి లైబ్రరీ భవన నిర్మాణానికి కృషి, నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు పుస్తకాల సేకరణ లోను, వేసవి విజ్ఞాన శిబిరాలు, మొక్కలను నాటడం తదితర సామాజిక కార్యక్రమాలలో విశేష సేవలు అందించినందుకు గాను ఈ పురస్కారం లభించింది. సత్యనారాయణ కు ఈ పురస్కారం లభించడం పట్ల పలువురు అభినందిస్తున్నారు.



## ది కత్తిపూడి లారీ మోటార్ యూనియన్ ఎన్నిక ఏకగ్రీవం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని ది కత్తిపూడి లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ టి.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షులు వెన్నా ఈశ్వరుడు (శివ) ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా యూనియన్ అధ్యక్షులు దుగ్గిన నాగరాజు, వాకపల్లి స్వామి నాయుడు, కార్యదర్శి కర్నీడి నానాజీ, కమిటీ సభ్యులు సమక్షంలో ఈ ఎన్నికలను అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడుగా సాధనాల వీరబ్బాయి, అధ్యక్షుడుగా గౌతు కన్నారావు, ఉపాధ్యక్షుడుగా గాబు ఈశ్వరరావు, కార్యదర్శిగా గౌతు అర్జుబాబు, సంయుక్త కార్యదర్శిగా యాగ వీరబాబు, కోశాధికారిగా శెట్టి అశోక్ మూర్తి, సంయుక్త కోశాధికారిగా గాబు శ్రీను ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.





## రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తోన్న చంద్రబాబు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతి కోసం అహర్నిశలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రమిస్తున్నారని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. చంద్రబాబు ముందుచూపుతో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ఆమె తన ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యు.ఇ.ఎఫ్) శిఖరాగ్ర సదస్సుకు హాజరైన ఆయన ఎందరో ప్రముఖ పెట్టుబడిదారీ సంస్థల అధిపతులతో సమావేశమై విజయం సాధించారని ఆమె తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే సత్యప్రభ సోమవారం ఓ పత్రికా ప్రకటనను విడుదల చేసారు. ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు, ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్, ఆంధ్రప్రదేశ్‌ను దక్షిణ భారత దేశానికి గేట్‌వేగా మార్చడం వంటి కీలక అంశాలపై చర్చించి ఒప్పించి సఫలీకృతం అయ్యారని ఆమె పేర్కొన్నారు. 2014లో విభజ నతో నష్టపోయిన రాష్ట్రాన్ని కాపాడేందుకు విశాఖలో 3 సార్లు పెట్టుబడుల సదస్సును నిర్వహించి, దావోస్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో పర్యటించి అన్ని రంగాల్లో కలిపి రూ. 11.77 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి ఏపీని బ్రాండ్ ఏపీగా చంద్రబాబు, లోకేష తీర్చిదిద్దుతున్నారని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆ ప్రకటలో ప్రశంసించారు.

## ప్రపంచ దిగ్గజాలు పెట్టుబడులు విజన్ 2047కి శుభ సూచకం

**- జగన్ బిల్డప్ ఏపీగా మారిస్తే "సన్ రైజ్ ఏపీ" గా మార్చిన ఘనత చంద్రబాబుదే.. - ఒక్క జూమ్ కాల్ తోనే 1.46 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చిన ఘనత నారా లోకేష్ ది.. - పరిశ్రమల స్థాపనకు ఆంధ్రప్రదేశ్ స్వర్గదామి... కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే 'పిల్లి'**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** వరల్డ్ ఎకనామిక్ ఫారం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ నిలవడంతోపాటు సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన విజయవంతం అయిందని, చంద్ర బాబు విజన్కు మెచ్చి, అమలు చేస్తున్న పాలసీలకు ఆకర్షితులై అనేక దేశ విదేశి కంపెనీలు, దిగ్గజ పారిశ్రామికవేత్తలు నేడు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతున్నారని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి పేర్కొన్నారు. ఈ మేరకు తమ కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేశారు. పరిశ్రమల స్థాపనకు ఆంధ్రప్రదేశ్ స్వర్గదామి అని జగన్‌రెడ్డి నిర్వాకానికి అంధకారంలోకి వెళ్ళిన పారిశ్రామిక రంగానికి నూతన వెలుగులు తీసుకురావడం కోసం తండ్రికొడుకులు రేయింబవళ్ళు కష్టపడుతున్నారన్నారు. ఒక్క జూమ్ కాల్ తోనే ఆర్సెలార్ మిట్టల్ , నిప్పాన్ స్టీల్ కంపెనీతో మాట్లాడి రాష్ట్రానికి 1.46 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చిన ఘనత నారా లోకేష్ దన్నారు. జనవరి 8న విశాఖలో రూ.2 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోది శంకుస్థాపన చేశారని టీసీఎస్, బీపీసీఎల్, రిలైన్స్, గ్రీన్కో, ఆర్సెలార్ మిట్టల్ , నిప్పాన్ స్టీల్, పీపుల్ టెక్ వంటి ఎన్నో పరిశ్రమలు ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాయని "పిల్లి" దంపతులు తెలిపారు.

## చలమయ్యను కలిసి యోగక్షేమలు తెలుసుకున్న ప్రముఖులు



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల అనారోగ్యానికి గురైన తెలుగుదేశం పార్టీ నాయకుడు,9వ వార్డు కౌన్సిలర్ అలమండ చలమయ్యను శనివారం నాడు పలువురు రాజకీయ ప్రముఖులు ఆయన ఇంటి వద్ద కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మెదడుకు శస్త్ర చికిత్స చేయించుకుని తన నివాసంలో విశ్రాంతిలో ఉన్న చలమయ్యను తొలుత ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా కలిసి యోగ క్షేమాలు విచారించారు. చలమయ్య త్వరగా కోలుకొని నగర పంచాయతీ ప్రజలకు సేవలు అందించాలని ఆమె ఆకాంక్షించారు. ఆమె వెంట ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి),టిడిపి నాయకులు జ్యోతుల పెద్దబాబు,సూతి బూరయ్య కౌన్సిలర్లు బొద్దిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి తదితరులు ఉన్నారు .తదుపరి మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం,వైయస్సార్సీపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు అలమండ చలమయ్య నివాసానికి చేరుకుని పలకరించారు.ఏలేశ్వరం నగరంలో ప్రజలతో మమేకమై వారికి సేవ చేసే ఆలమండ చలమయ్య త్వరతగతిన కోలుకోని యధావిధిగా తన రాజకీయ కలాపాలు కొనసాగించాలని ముద్రగడ అన్నారు.ముద్రగడ వెంట వైసిపి నియోజకవర్గ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు,బదిరెడ్డి గోవింద్, సుంకర రాంబాబు,సామంతుల సూర్య కుమార్,ఇజనగిరి ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బిందు మాధవ్



**కాకినాడ క్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా నూతన సూపరింటెన్డెంట్ ఆఫ్ పోలీస్ అధికారిగా జి బిందు మాధవ్ బాధ్యతలు చేపట్టారు. కర్నూల్ జిల్లా ఎస్పీగా ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించి బదిలీపై కాకినాడ జిల్లాకు వచ్చిన బిందు మాధవ్ సోమవారం కాకినాడలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్న అనంతరం మీడియాతో బిందు మాధవ్ మాట్లాడారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి శాంతి భద్రతలను కట్టుదిట్టంగా అమలు చేస్తానని, అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో శాంతి భద్రతలను పూర్తిస్థాయిలో అదుపులో ఉంచేందుకు అన్ని చర్యలు చేపడతానని మహిళల భద్రతకు ప్రత్యేక కార్యాచరణలు రూపొందిస్తామని బిందు మాధవ్ తెలిపారు.

అసాంఘిక కార్యక్రమాలు చేయకుండా ప్రత్యేక చర్యలు చేపడతానని ప్రజల, భద్రత రక్షణకి ముందుకు సాగుతానన్నారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్పీకి పలువురు పోలీస్ అధికారులు అభినందనలు తెలిపారు.

### ప్రతి పేదవాని కష్టములోనూ అండగా ముందుగా నేనుంటా ...!

**- ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మురళీకృష్ణంరాజు**



**శంఖవరం. విశ్వం వాయిస్ న్యూస్:** మనుష్యులకు ఏ కష్టం వచ్చినా, కన్నీళ్లు వచ్చినా ఆ భగవంతుడు వచ్చి ఆదుకుంటాడో లేదో తెలియదు కానీ కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో ముదునూరి మురళీకృష్ణంరాజు చారిటబుల్ ట్రస్ట్ మాత్రం ఖచ్చితంగా ఆదుకుంటోంది. ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి నేత, ధర్మదాత ముదునూరి మురళీ కృష్ణంరాజు. ఈ వరుస క్రమంలో శంఖవరం మండలం పెద్దమల్లాపురం గ్రామ పంచాయతీ శృంగాధర గ్రామంలో కాకర ఎండియ్య సోదరుడు పెద్దరాజు ఇటీవల మరణించారు. ఇదే గ్రామంలోనీ కాకర సత్యనారాయణ మనవడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ రెండు కుటుంబాలనూ సోమవారం ముదునూరి మురళీకృష్ణంరాజు పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ. 5000 నగదు చొప్పున రెండు కుటుంబాలకూ కలపి మొత్తంగా రూ. 10,000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమల్లాపురం సర్పంచ్ గుండునాగదేవి, వేళంగి సర్పంచ్ మేకల సుబ్బలక్ష్మి, బవురువాక సర్పంచ్ దిడ్డి సత్యనారాయణ, గొరంపేట సర్పంచ్ రామిశెట్టి యేసుబాబు, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**- జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన నూతన ఎస్పీ జి.బిందు మాదవ్**



**కాకినాడ క్రైమ్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంనకు 75 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటుగా ఎంజేవి భాస్కరరావు అదనపు ఎస్పీ (పరిపాలన) మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## గడువులోగా అర్జీలను పరిష్కరించాలి

**- జేసీ రాహుల్ మీనా**



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకటరావు, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, కేఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ రామలక్ష్మి, సీపీవో పీ త్రినాథ్ ఇతర అధికారులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కొ గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం 364 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన వినతులుపై శాఖ వారిగా అధికారులు సమగ్ర విచారణ చేపట్టి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారం చూపాలని ఆయన అధికారులను ఆదేశించారు. తప్పనిసరిగా అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని జేసీ రాహుల్ మీనా సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడ గిరిబాబుకు ఘన స్వాగతం



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** మాజీ మంత్రి వైసిపి నేత ముద్రగడ పద్మనాభం తనయుడు ముద్రగడ గిరిబాబు వైయస్సార్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఏలేశ్వరం నగరంలో అడుగుపెట్టిన సందర్భంగా వైయస్సార్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ ఘన స్వాగతం పలికారు. ముద్రగడ గిరిబాబు నగర పంచాయతీలోని వైయస్సార్ పార్టీ నాయకులతో ఆత్మీయ సమావేశంలో భాగంగా ఈ పర్యటన చేపట్టారు. ఆయన వెంట ముద్రగడ పద్మనాభం కూడా ఉన్నారు. ముందుగా స్థానిక దేవాలయంలో పూజానంతరం అంబేద్కర్, స్వర్గీయ వై.యస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నగర పంచాయతీ పార్టీ అధ్యక్షులు శిడగం వెంకటేశ్వరరావుని వారినివాసంలో మర్యాద పూర్వక కలిసారు. అనంతరం నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు బదిరెడ్డి గోవింద్, సామంతుల సూర్య కుమార్, సుంకర రాంబాబు, పలు సంఘాల నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి నగర పంచాయతీ పరిధిలో మొట్టమొదటగా ఈరోజు పార్టీ నాయకులను కార్యకర్తలను కలవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు.నగర పంచాయతీ పరిధిలో అడుగడుగున తమకు స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.ప్రత్తిపాడు నియోజకవర్గానికి ఏలేశ్వరం నగర పంచాయతీ గుండె వంటిదని,పార్టీ అభివృద్ధి నాయకులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని చూచించారు.పార్టీ కార్యకర్తలకు కష్టసుఖాల్లో మీ ఆప్తుడుగా,అండగా నేనుంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.నగర పంచాయతీలో పలువురు ప్రముఖుల వద్ద ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జువ్విన వీరాజు, వాగు బలరాం, జల్లిగంపల ప్రభాకర్, గౌతు స్వామి, బీశెట్టి అప్పలరాజు, గుడాల రాంబాబు, ఇజ్జనగిరి ప్రసాద్, బంక్ శ్రీను, నియెజకవర్గం పరిధిలో పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పలువురు వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

### 50 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన పచ్చారి సూర్య ప్రసాద్



**ఏలేశ్వరం, ప్రత్తిపాడు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో 10 సంవత్సరాల క్రితం కార్మిక సంఘ నాయకులు పత్రి రమణ స్థాపించిన మదర్ థెరిసా సంక్షేమ సేవా సంఘం ద్వారా ప్రముఖ వ్యాపారవేత్త పచ్చారి సూర్య ప్రసాద్ వారి కుమార్తెలు హరిత, సుస్మితలతో కలిసి సుమారు 50 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పత్రి రమణ మాట్లాడుతూ గతంలో మదర్ థెరిసా సంక్షేమ సేవా సంఘం ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టామని, పునః ప్రారంభించిన ఈ కార్యక్రమానికి మొదటగా శ్రీకారం చుట్టిన పచ్చారి సూర్య ప్రసాద్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని,మినర్వా కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ జోషి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నాలకోట శ్రీను మాట్లాడుతూ పేద ప్రజలకు మదర్ థెరిసా సంక్షేమ సేవా సంఘం ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాల్లో తాము పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గుడాల మరియదాసు, జెడ్డా రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్న సర్పవరం సీఐ పెద్దిరాజు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉత్తమ సేవా పురస్కారాన్ని జిల్లా కలెక్టర్ షణ్ముహన్ సాగిలి చేతుల మీదగా కాకినాడ రూరల్ సర్పవరం పోలీస్‌స్టేషన్ సీఐ పెద్దిరాజు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని కాకినాడ పోలీస్ ప్రేరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ సేవా పురస్కారం పత్రాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ము హన్ సాగిలి అందజేయడం జరిగింది. కాకినాడ సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలను కాపాడడంలో ఆయన కృషి మరువలేనిది సిఐగా వచ్చిన తక్కువ కలం లోనే యువతపై దృష్టి సాధించి చెడు అలవాట్లకు పోకుండా సన్మార్గంలో నడి పేందుకు యువకుల తల్లిదండ్రులకు యువకులకు ఎప్పటి కప్పుడు కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి వారు మంచి మార్గంలో వెళ్లేందుకు తన వంతు కృషి చేశారు. ఈ సందర్భంగా సిఐ పెద్దిరాజు మాట్లాడుతూ నాకు సహకరించిన ఎస్పీ, డి.ఎస్.పి వారికి మరియు నాతోటి సిబ్బందికి కృతజ్ఞతలు అని నాకు సహకరించిన వారికి ధన్యవాదాలు అని తెలిపారు.




## బెస్ట్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అవార్డు ముప్పిడి రాజు కు ప్రధానం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారతదేశ 75వ గణంత్ర దినోత్సవం వేడుకల్లో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్లో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి, జిల్లా ఎస్పీ నర్సింహమూర్తి కిషోర్,జిల్లా ఉన్నత అధికారుల చేతుల మీదుగా బెస్ట్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ అవార్డు అందుకున్న ముప్పిడి రాజు ను జిల్లాలో పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

### మండలంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా
## బాధ్యతలు చేపట్టిన కూరెళ్ళు సుబ్రమణ్యం



**సీతానగరం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా కూరెళ్ళు సుబ్రహ్మణ్యం నూతన బాధ్యతలు చేపట్టారు. గతంలో రంగంపేట ఎంపీడీవో కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి ప్రమోషన్ పై సీతానగరం మండలం పరిపాలనాధికారిగా బాధ్యతలు చేపట్టినట్లుగా ఆయన తెలిపారు. మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అధికారుల ఆదేశాల మేరకు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు.



విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

## "సేవా రత్న" అవార్డు మేడా శ్రీనివాస్ ప్రధానం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఇండియన్ యాక్ట్స్ ఏవైర్నస్ వాలంటరీ ఆర్గనైజేషన్ వారిచే విజయవాడ కౌత కళాక్షేత్రంలో జరిగిన రిపబ్లిక్ డే వారోత్సవ సభలో రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపాక అధ్యక్షులు,ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ కు ప్రముఖుల సమక్షంలో "సేవా రత్న" అవార్డును అందుకున్నారు. గత మూడు దశాబ్దాల పైబడి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటు, బాధితులకు అండగా ఉంటున్న మేడా శ్రీనివాస్ కు ఈ అవార్డు లభించటం పట్ల పార్టీ సెక్యూలర్స్, శ్రేణులు, సన్నిహితులు మేడా కు అభినందనలు తెలిపారు. మేడాకు ఇలాంటి మరెన్నో ఉన్నతమైన అవార్డులు లభిస్తాయని ,మేడా వంటి నేతకు చట్ట సభలో ప్రాతినిత్యం లభించిన నాడు ప్రజాస్వామ్యం గౌరవింపభడుతుందని,మెరుగైన మానవ హక్కులకు భద్రత చేకూరుతుందని,అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని పలువురు మేడా శ్రీనివాస్ సేవలను కొనియాడారు. కితాబులతో పూలవర్షం కురి పించారు. ఆంధ్రప్రదేశ్ లో మేడా శ్రీనివాస్ వంటి నేతలను ఆంధ్రులు ప్రోత్సహించాలని, నవ సమాజం, సమ సమాజ స్థాపన శ్రీ మేడా తోనే సాధ్యం అని, మేడా ఆశయ సాధనలను ఉవ్వెత్తున ప్రోత్సహించే రోజులు ముందు ముందు ఉన్నాయని, మరో స్వాతంత్ర్య పోరాట ఫలాలు నేటి తరం ,బావితరాలు పొందటం మేడా వంటి నేతతోనే సాధ్యం అని, ఇప్పటికే మేడా సిద్ధాంతాలు యువత హృదయాల్లో బలంగా నాటుకుంటుంన్నాయని,మేడా గొప్ప దేశ భక్తుడని, పోరాట యోధుడని చెప్పటంలో ఏ మాత్రం సందేహం లేదని ఒక ప్రకటనలో పెం డ్యాల కామ రాజు, సిమ్మా దుర్గారావులు సంయుక్తంగా తెలిపారు.

## సంక్రాంతికి వస్తున్నాం విజయం మరిచిపోలేని అనుభూతి

- ఈ సంక్రాంతి మాకు గ్రాండ్ సంక్రాంతి
- రాజమండ్రిలో 'సంక్రాంతికి వస్తున్నాం' యూనిట్ విజయయాత్రలో వెంకటేష్, అనిల్ రావిపూడి, మీనాక్షి చౌదరి
- తూర్పుగోదావరిలో రూ 10కోట్లు దాటిన వసూళ్లు
- సినీ నిర్మాత శిరీష్




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈఏడాది సంక్రాంతికి విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా మాకు గ్రాండ్ సంక్రాంతి అయిందని చిత్ర హీరో విక్టరీ వెంకటేష్ ,దర్శకుడు అనిల్ రావిపూడి ఆనందం వ్యక్తం చేసారు.ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు.సినిమా విజయ యాత్రలో భాగంగా ఈ చిత్రం ప్రదర్శిస్తున్న స్థానిక శ్యామల థియేటర్ కి హీరో వెంకటేష్ ,దర్శకుడు అనిల్ రావిపూడి,హీరోయిన్ మీనాక్షి చౌదరి,నటుడు శ్రీనివాస్ రెడ్డి, నిర్మాత శిరీష్ తదితరులు ఆదివారం ఉదయం ఆట సమయంలో విచ్చేసారు.మైత్రి ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ ప్రతినిధులు ఉదయరాజు, సత్తిరెడ్డి బాణాసంచా కాల్పులు, డప్పు వాయిద్యాల మధ్య యూనిట్ సభ్యులకు థియేటర్ దగ్గర ఘన పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి, పూలమాలలతో సత్కరించారు.థియటర్ లోకి తీసుకు వెళ్లి ప్రేక్షకులకు పరిచయం చేసారు.వెంకటేష్, అనిల్ రావిపూడి తదితరులు ప్రేక్షకులకు అభివాదం చేస్తూ పలకరించారు.ఈ సినిమా గురించి పేక్షకుల స్పందన తెలుసుకున్నారు.అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం థియేటర్ ఆవరణలో మీడియా సమావేశంలో హీరో వెంకటేష్ మాట్లాడుతూ ప్రేక్షకులు అందరూ థియేటర్లకు వచ్చి సినిమాచూసి బాగా ఆనందిస్తున్నారని సంతోషం వ్యక్తంచేసారు. గోదావరి యాసతో మాట్లాడడం సినిమాకు బాగానే కలిసి వచ్చిందని ఆయన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.గోదావరి జిల్లాలు సినిమా షూటింగ్స్ కి అనుకూలమని,ప్రేక్షకులు ఆదరించడం,ఇక్కడ షూటింగ్ లు జరగడం కూడా సహజమేనని ఆయన వ్యాఖ్యానించారు. దర్శకుడు అనిల్ రావిపూడి మాట్లాడుతూ తమ కాంబినేషన్లో ఎఫ్ 2 నుంచి చూస్తే ఇది మూడవ సినిమా అని,కెరీర్ లో సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు ప్రేక్షకులు పెద్ద హిట్ ఇచ్చారని ఆనందం వ్యక్తంచేసారు.సినిమాలో బుల్లి రాజు పాత్ర డైలాగ్స్ పోయి ఎలాంటి కాంట్రివర్సి లేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఎందుకంటే,ప్రేక్షకులు ఒకటికి ఐదుసార్లు సినిమా చూసేందుకు థియేటర్లకు వస్తున్నారని ఆయన అన్నారు. బుల్లి రాజు డైలాగ్స్ ని ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తున్నారని ఆయన అన్నారు. ఓటిటిలో ఉండేదాన్ని బుల్లి రాజు క్యారెక్టర్ ద్వారా చూపించామన్నారు. నిర్మాత శిరీష్ మాట్లాడుతూ ఈ సినిమాను అన్నిచోట్లా బాగా ఆదరిస్తున్నారని, ముఖ్యంగా తూర్పు గోదావరిలో అద్భుత స్పందన ఉందని,ఈ జిల్లాలో ఇప్పటికే 10కోట్ల వసూలు దాటాయని అన్నారు.హీరోయిన్ మీనాక్షిచౌదరి మాట్లాడుతూ ఈ సినిమా తనకు పెద్ద హిట్ ఇచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు.ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వెంకటేష్,రానా అభిమానులు కోరుమిల్లి రాజశేఖర్,జాన హనుమంత రావు నేతృత్వంలో అభిమానులతో కలిసి హీరో వెంకటేష్ కేక్ కట్ చేసారు.

## పీఎంపీ రాష్ట్ర కమిటీ సమావేశం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** క్షేత్ర స్థాయిలో ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలకమైన పీఎంపీలు ఫిబ్రవరి 4వ తేదీన అన్ని జిల్లాల్లో మండలాల్లో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు అన్నారు.ఆదివారం రాజవంద్రి ఆనంద్ రీజెన్సీ కాన్ఫరెన్స్ హాల్ నందు అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు,జాతీయ ఉపాధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలకమైన పీఎంపీలు ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం నాడు తప్పనిసరిగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని అన్నారు,అలాగే ప్రభుత్వం నిర్వహించే ప్రతి ఆరోగ్య కార్యక్రమాలలో తప్పనిసరిగా హాజరవ్వాలని సూచించారు. రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలను కలిసి పీఎంపీల సమస్యలపై విజ్ఞాపన పత్రాలను అందజేయాలని అన్నారు.అలాగే రాష్ట్ర కమిటీ తీర్మానం ప్రకారం అసోసియేషన్ విధివిధానాల ప్రకారం కార్యక్రమాలు రూపకల్పన చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో




రాష్ట్ర జాతీయ,రాష్ట్ర సహాయ కార్యదర్శి కే జనార్దన్,రాష్ట్ర కోశాధికారి ఎస్ వేణుగోపాల్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు ఎన్ జయసూర్య,గౌరవ సలహాదారు కోన చిన్నారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగుమళ్ళ రాంబాబు,రాష్ట్ర మీడియా కన్వీనర్, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, కార్యదర్శి పి దేవానందం, కాకినాడ జిల్లా అధ్యక్షులు కేఎస్ ప్రసాద్, కార్యదర్శి ఎస్కే తానీషా,కోనసీమ జిల్లా కోశాధికారి మట్టా వీరబాబు, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ఏఆర్కే పంమేశ్వరరావు, కార్యదర్శి ఎస్కే సుభాన్,ఏలూరు జిల్లా అధ్యక్షులు ఆనందం సుబ్బారావు, కార్యదర్శి ఎమ్ జయరామ్,నెల్లూరు జిల్లా కోశాధికారి డి శ్రీనివాస్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు దామోదర్ రెడ్డి, శ్రీకాకుళం కార్యదర్శి ఎన్ లక్ష్మీనారాయణ, కోశా ధికారి కే జనార్దన రావు,విజయనగరం జిల్లా అధ్య క్షులు ఎన్ సింహాచలం, కార్యదర్శి ఎన్ గోపాల్ నాయుడు, కోశాధికారి బి తులసీదాస్,అల్లూరి సీతారామ రాజు జిల్లా కో కన్వీనర్ సిల్వర్స్టన్,బీవీవీ సత్యనారాయణ, సభ్యులు రహమాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గీత కులాలకు లైసెన్సు ఫీజు తగ్గింపుపై హర్షాతిరేకాలు

- కుడుపూడి ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం
- లోకేష్ యువగళం పాదపాత్ర నిర్వహించి రెండేళ్లు పూర్తి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** గీత కులాలకు ఇచ్చిన హామీ మేరకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించడంతో పాటు లైసెన్సు ఫీజును 50 శాతం మేరకు తగ్గించడంపై రాష్ట్ర శెట్టిబలిజ, గీత కులాల కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు హర్షాతిరేకాలు వ్యక్తం చేసారు. బీసీలు, గీత కార్మికుల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు.ఈ సందర్భంగా స్థానిక లాలాచెరువు జంక్షన్లో ఉన్న శెట్టిబలిజ పితామహుడు దొమ్మేటి వెంకట రెడ్డి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిథిగా హాజయ్యారు. వారు ముందుగా దొమ్మేటి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పాలాభిషేకం చేసారు. అనంతరం రాష్ట్ర విద్యాశాఖా మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదపాత్ర నిర్వహించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, తన లాంటి యువ ఎమ్మెల్యేలకు నారా లోకేష్ స్ఫూర్తిదాయకమన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఎన్డిఏ కూటమి అధికారంలోకి రాగానే గీత కులాలకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయిస్తూ జిఓ జారీచేసిందన్నారు. ఇప్పుడు మరొక అడుగు ముందుకు వేసి వారు ఎక్సైజ్ శాఖకు చెల్లించాల్సిన లైసెన్సు ఫీజులను కూడా 50 శాతానికి తగ్గించడం హర్షణీయమన్నారు. గీత కులాలు, కార్మికుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కల్లుగీత కార్మికులు ఉపాధి కోల్పోకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ఐదెకరాల స్థలం కేటాయించి తాడిచెట్లు పెంచుకునేందుకు కూడా సహకరించేలా ఆలోచన చేస్తున్నారన్నారు. దీనితో పాటు ప్రమాదవశాత్తూ చెట్టుపై నుంచి పడిపోతే తక్షణం 10 లక్షల నష్ట పరిహారం ఇస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం, స్థానిక పాలకులు కనీసం దొమ్మేటి విగ్రహాన్ని పెట్టాలనే ఆలోచన కూడా చేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ పెద్దలతో మాట్లాడి కుడుపూడి ఆధ్వర్యంలో విగ్రహాన్ని స్థాపిం చామన్నారు. కుడుపూడి సత్తిబాబు మాట్లాడుతూ ఇది కొత్త చరిత్ర అని, గీత కులాలు, కార్మికుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఉన్న చిత్తశుద్ధి ఇదేనన్నారు. టీడీపీ ప్రభుత్వానికి గీత కులాలు ఎప్పటికీ రుణ పడి ఉంటాయన్నారు. నీరా కేఫ్లను కూడా త్వరలోనే జిల్లాల వ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. గీత కులాలకు దుకాణాలు కేటాయించి లైసెన్సు ఫీజు తగ్గించిన సిఎం చంద్రబాబుకి, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్కి కృతజ్ఞతలు తెలిపారు. గత ఐదేళ్లు నారా లోకేష్ను వైసిపి ప్రభుత్వం తీవ్ర ఇబ్బందుల పాలు చేసిందని, ఆయన నిర్వహించిన పాదయత్ర టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన కారణమైందన్నారు. ఆయన పాదయాత్ర రెండేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శెట్టిబలిజ నాయకులు చింతపల్లి నాని, శీలం గోవింద్, వంకా మల్లిబాబు, కొల్లి నాని, దుంగ నాగమణి, చింతాకుల భాస్కరరావు, గుత్తుర్తి పాండురంగ, ఆనెం బ్రదర్స్, బుడ్డిగ గోపాలకృష్ణ,ె.క.శ్రీను, ఆర్.శ్రీను,ఆర్యాపురం బ్యాంక్ డైరెక్టర్లు పిల్లి శ్యామ్కుమార్, బుడ్డిగ రవి,జనసేన నాయకుడు గుత్తుల బుల్లి తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థి చావుకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి పదవి నుండి
## నారాయణను భర్తరఫ్ చేయాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అనంతపురం నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే విద్యార్థి మరణానికి కారణమైన నారాయణ సంస్థలను సీజ్ చేయాలని,విద్యార్థి చావుకు నైతిక బాధ్యత వహిస్తూ మంత్రి నారాయణను మంత్రి పదవి నుండి భర్రఫ్ చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు పి డి ఎస్ యు,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ ఆర్జెడి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఆర్జెడి శారద కు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్. రాజా మాట్లాడుతూ అనంతపురంలో నారాయణ కళాశాలలో విద్యార్థి మరణానికి నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర మంత్రి వర్గంలో నుండి నారాయణ కళాశాల యాజమాన్య అధినేత నారాయణను మంత్రి పదవి నుండి భద్రపు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి చావుకు కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యాల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, రాష్ట్రంలో ఇప్పటికే వందలాదిమంది విద్యార్థులు చని పోయినప్పటికీ ఏ జిల్లాలో కూడా నారాయణ విద్యా సంస్థల పైన కేసు నమోదు కాలేదని, నారాయణ , కార్పొరేట్ విద్యా సంస్థల్లో లక్షల రూపంలో ఫీజులు దోపిడీ చేస్తున్నప్పటికీ ఫీజుల నియంత్రణ లేదని, నారాయణ విద్యాసంస్థల యాజమాన్యులు విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులను మంచి విద్యతో కాకుండా వాళ్ల బాడీలను కుటుంబ సభ్యులకు అప్పజెప్పుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ సంఘటన పైన స్పందించి నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.. లేనిపక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు శ్రీకారం చుడతామని అవసరమైతే త్వరలో నారాయణ విద్యాసంస్థలను బందుకు పిలుపునిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వై. భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. కనక, సహాయకార్యదర్శి కె. జ్యోతిర్మయి, పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు కె. భాను ప్రసాద్, సిటీ కార్యదర్శి దినేష్, పిడిఎస్ యు నాయకులు సతీష్, రోహిత్, ఎస్ఎఫ్ఐ నాయకురాలు సాహితి, శివ బాలాజీ, తేజ, సౌమ్య, మౌళి, ప్రసన్న, ధరణి, తనుజ, దివ్య, చింటూ, స్వామి ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజమండ్రిలో గోయాజ్ ఫైన్ సిల్వర్ జ్యువెలరీ ఘనంగా ప్రారంభం



- నాణ్యత గల సౌకర్యవంతమైన ఆభరణాలకు చిరునామా గోయాజ్ ఫైన్ సిల్వర్ జ్యువెలరీ
- సినీనటి మీనాక్షి చౌదరి
- 92.5 వెండి ఆభరణాలకు మంచి గిరాకీ
- స్టోర్ అధినేత వేములూరి ప్రియాంక రవితేజ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భారతదేశపు అతిపెద్ద లగ్జరీ వెండి ఆభరణాల దుకాణం గోయాజ్ ఫైన్ సిల్వర్ జ్యువెలరీ స్టోర్ ను స్థానిక శ్యామల థియేటర్ సమీపంలో పూర్వపు డీలక్స్ హెూటల్ స్థానంలో నూతనంగా నిర్మించిన భవనంలో నటి మీనాక్షిచౌదరి సోమ వారం ప్రారంభించారు. ఆహ్లాదపరిచే అసమానమైన సేకరణతో రెండు అంతస్తులలో మూడువేల చ.గ.లలో విస్తరించి ఉన్న ఈ లగ్జరీ స్టోర్ ప్రారంభోత్సవంలో రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి,సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. జికె రాంబాబు, గాంధీ, వేలూరి శోభనాద్రి దంపతులు, పలువురు ప్రముఖులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హాజరయ్యారు. స్టోర్ అధినేతలు వేములూరి రవితేజ,ప్రియాంక సాదర స్వాగతం పలికారు. ఈసందర్భం గా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జ్యుయలరీ ధరించి వచ్చిన మీనాక్షి చౌదరి మాట్లాడుతూ 2025లో ఒక సెలబ్రిటీ గా ఇక్కడకు వచ్చి అతిపెద్ద గోయాజ్ సిల్వర్ జ్యువెలరీ ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. క్వాలిటీ,క్వాంటిటీ గల గోయాజ్ సిల్వర్ జ్యువెలరీ అంటే తనకు ఎంతో ఇష్టమని ఆమె చెప్పారు. భూములు, బంగారం ఎలా కొనుగోలు చేస్తారో అలాగే వెండి జ్యువెలరీ కూడా కొనుగోళ్లు పెరిగాయని ఆమె గుర్తుచేసారు. తక్కువ ఖర్చుతో అందమైన అన్ని రకాల ఆభరణాలు కొనుక్కుని అందరూ ఆనందించవచ్చని ఆమె అన్నారు.గోయాజ్ సిల్వర్ జ్యువెలరీ స్టోర్ లు మరింతగా విస్తరించాలని,ఖాతాదారుల మన్ననలతో అభివృద్ధి చెందాలని ఆమె ఆకాక్షించారు. గోయాజ్ సిల్వర్ జ్యువెలరీ కేటగిరీ దక్షిణ భారతదేశం అంతటా వేగంగా విస్తరి స్తోందని వేములూరి ప్రియాంక రవితేజ చెప్పారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖ, బెంగుళూరు లలో స్టోర్ ఉన్నాయని, గడిచిన రెండేళ్లుగా వెండి ఆభరణాలకు మంచి గిరాకీ ఏర్పడిందని ఆమె తెలిపారు.వెండితో ఆభరణాలు తయారు చేయవచ్చనే ఆలోచన రావడానికి ఎన్నో ఏళ్ళు పట్టిందని, బంగారం ధరలు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో వెండి ఆభరణాలకు మంచి ఆదరణ లభిస్తోందని ఆమె చెప్పారు.గోల్డ్ కోటింగ్ తో 92.5 వెండి ఆభరణాలు, రాళు పొదిగిన డైమండ్ జ్యుయలరీ తమ ఫ్యాక్టరీలో రూపొందిస్తున్నా మని ఆమె చెప్పారు. ఖాతాదారుల ఆకాంక్షలకు అనుగుణంగా జ్యుయలరీ తయారుచేసి అందిస్తున్నామని, తమకు సంబంధించిన ఏ స్టోర్ లో అయినా సరే, దీర్ఘకాలం మార్పులు చేర్పులతో సేవలు పొందే అవకాశం కూడా కల్పిస్తున్నామని ఆమె చెప్పారు. పెళ్లి కూతురుకి సంబంధించిన అన్ని రకాల ఆభరణాలు తమ స్టోర్ లో లభిస్తాయని, వడ్డాణం పెట్టుకోవాలన్న కోరిక ఉన్నవాళ్లకు తమ స్టోర్ లో తక్కువ ఖర్చుతోనే గోల్డ్ కోటింగ్ వెండి వడ్డాణాలు అందుబాటులో ఉంటాయని ప్రియాంక వివరించారు. గోయాజ్ తమ విస్తరణలో భాగంగా త్వరలో తిరుపతి, ఖమ్మం, బెంగళూరులోని రెండు దుకాణాలతో సహా మార్కెట్ వేగం గా విస్తరణ చేస్తున్నట్లు వేములురి రవితేజ, ప్రియాంక తెలిపారు. 'లగ్జరీ సిల్వర్ జ్యువెలరీ షాపింగ్ డెస్టినేషన్, గోయాజ్, గొప్ప ప్రారంభ ఆఫర్తో సహా దాని విస్తృత శ్రేణి సేకరణలతో ఆహ్వాని స్తోందని,రూ.1,00,000 విలువైన వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తే,1గ్రాము (24 క్యారెట్) బంగారం ఉచితంగా పొందవచ్చు. రూ.50,000 విలువైన వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తే,0.5 గ్రాముల (24 క్యారెట్) ఉచితంగా పొందవచ్చు. రూ. 25,000 విలువైన కొను గోలు చేస్తే, వెండి ఆభరణాలు, 0.25 గ్రాముల (24 క్యారెట్లు) గోల్డ్ ఫ్రీ గా ఇస్తున్నారు. గోయాజ్ను భారతదేశపు అతిపెద్ద వెండి ఆభరణాల బ్రాండ్ను వినియోగించాలని వేములురి రవితేజ, ప్రియాంక కోరారు.

## ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డి.వి రాఘవులకి మద్దత్తు

- కాంట్రాక్టు లెక్చరర్స్ 475 అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల వెల్లడి



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** అధ్యాపక,ఉపాధ్యాయ,ప్రజా సంఘాలు బలపరిచిన ఉభయగోదావరిజిల్లాల పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డి వి రాఘవులకే తమ మద్దత్తని కాంట్రాక్టు లెక్చరర్స్ 475 అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాణిక్యం గొర్ల ప్రకటించారు.ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.దశాబ్దాలుగా ఉపాధ్యాయుడిగా సేవలందించి అనేక రకాల సమస్యల పై ఉద్యమాలు, పోరాటాలు చేసిన వ్యక్తి రాఘవులు అన్నారు. కాంట్రాక్టు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు, నిరుద్యోగులు,సామాజిక సమస్యల పట్ల అవగాహన, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం చట్టసభల్లో గొంతెత్తి గట్టిగా మాట్లాడగలిగే పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవులుకి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రులు పట్టం కట్టాలని కోరారు.ఇటీవల జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొర్రా గోపీమూర్తిని గెలిపించినట్టుగానే అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.



### విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా
## రఘుదేవపురంలో పెంకుటిల్లు దగ్ధం

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురం లో తెల్లవారుజామున విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా మేడ సత్యనారాయణకు చెందిన పెంకుటిల్లు మంటల్లో కాలి బూడిదయింది. సత్యనారాయణ కుటుంబం అమెరికాలో ఉండడంతో పెను ప్రమాదం తప్పింది.

స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. నష్టం అంచనా తెలియవలసి ఉంది. సంఘటన స్థలాన్ని రెవెన్యూ సిబ్బంది ,పోలీసులు పరిశీలించారు.

## కార్యదర్శులు లేక సీతానగరం మండల ప్రజల కష్టాలు




సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉండగా అందులోపురుషోత్తపట్నం,శింగవరం,రఘుదేవపురం, ముగ్గళ్ళ, బొబ్బిల్లంక, ఉండేశ్వరపురం, నల్లగొండ, చీపురుపల్లి గ్రామ పంచాయతీలకు కార్యదర్శులు లేక గ్రామ ప్రజలు,గ్రామపంచాయతీ సర్పంచులు అనేక ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. పారిశుధ్య పనులు,గ్రామం అభివృద్ధికి కావలసిన బిల్లులను ఏర్పాటు చేసుకునేందుకు ఎవరి దగ్గరికి వెళ్లాలో తెలియని సందర్భాలు ఎదురవుతున్నాయని పంచాయతీ సర్పంచులు,నాయకులు తెలియజేస్తున్నారు. మండల అధికారులకు తెలియజేసినా ఎటువంటి ప్రయోజనం ఉండడం లేదని ఆ గ్రామాల సర్పంచులు తెలియ జేస్తున్నారు. వంగలపూడి, చిన్న కొండేపూడి, సీతానగరం, నాగంపల్లి,రాపాక,కూనవరం,ఇనుగంటివారిపేట, మునుకూడలి,వెదుళ్ళపలి, కాటవరం, జాలిమూడి, బొబ్బి ల్లంక, మిర్తిపాడు గ్రామాలకు పంచాయతీ కార్యదర్శులు ఉండడంతో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలగకుండా పంచాయతీ నుండి కావలసిన సర్టిఫికెట్లను, పారిశుధ్య పనులను ప్రజలు స్వేచ్ఛగా పొందగలుగుతున్నామని మండల ప్రజలు అంటున్నారు.



### ఘనంగా మండల కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ సదస్సు సభ
## నిర్వహించిన మండల బి జె పి నాయకులు
### రాజ్యాంగ పరిరక్షణ అంబేద్కర్ ఆశయ సాధన బిజెపి లక్ష్యం



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం కేంద్రంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సులో బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశంలో అంబేద్కర్ ద్వారా వ్రాసిన రాజ్యాంగం గతంలో తీవ్ర ప్రమాదం లో నెట్టి వేయబ డిందని, కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం ని 75సార్లు సవరణ చేసి ఏమర్జెంచి విధించి రాజ్యాంగం స్ఫూర్తిని దెబ్బ తీసిందని బిజెపి పార్టీ నాయకులు నోముల రామారావు, పాయం. వెంకయ్య పేర్కొన్నారు. బిజెపి నిర్వహించిన రాజ్యాంగం పరిరక్షణ సదస్సు లో బీజేపీ. జన సేన. అంబేద్కర్ యూవజన సంగమ్ నాయకులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఫొటో ని పార్లమెంట్ లో పెట్టి దేశంలో అంబేద్కర్ శృతి వనం ఏర్పా టు జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో కె.పేరామయ్య,కె పవన్. డి వి ఎస్ రమణారెడ్డి, జనసేన నాయకులు భద్రి. యువజన నాయకులు, పి రాంబాబు, జె వీరబబాబు, వెంకన్న. కృషణర్జునరావు. ఎన్ సత్యనారాయణ, యూ రత్తయ్య, సి హెచ్ వెంకన్న, తదితరులు పా ల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కొరకు ఐటీడీఏను ముట్టడించిన ఆశా , అంగన్ వాడి, స్కూల్ శానిటేషన్ వర్కర్లు



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :**స్థానిక రంపచోడవరం సిఐటియు కార్యాలయం నుండి నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లి ఐటీడీఏ ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మట్ల వాణిశ్రీ, జిల్లా ప్రధాన కార్యదర్శి పనులకు వెంకట్ లు మాట్లాడుతూ అంగనవాడి, ఆశా వర్కర్స్, స్కూలు సానిటేషన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అనేక దఫాలుగా ఆందోళనలు చేసి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వారికి విన్నవించుకున్న సమస్యలు పరిష్కారం చేయటంలో అధికారులందరూ విఫలం అయ్యారని విసుగు చెందిన కార్మికులు అసహనంతో ఈరోజు రోడ్డు మీదికి వచ్చి ఐటీడీఏ ముందు ఆందోళన చేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కార్మికులందరూ రోడ్డుపై బైఠాయించడంతో ఇరువైపులా ట్రాఫిక్కు నిలిచిపోయింది. ఆందోళన వద్దకు వచ్చిన సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి యూనియన్ నాయకులతో చర్చలకు అంగీకరించడంతో పాటు అనంతరం పెట్టినటువంటి డిమాండ్లన్నీ పరిష్కారం చేస్తానని ఆమె ఇవ్వడంతో ఆందోళన విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శాంతి రాజు, అంగనవాడి హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి నిర్మల, జిల్లా కోశాధికారి కే.రామలక్ష్మి. కె రాణి. కే వెంకటలక్ష్మి. ప్రసన్న. ఆశ యూనియన్ జిల్లా నాయకులు కలింకోట రమణమ్మ. కొమరం చెల్లాయమ్మ. ఎస్ మంగాయమ్మ. సారపు, వెంకటలక్ష్మి. స్కూలు సానిటేషన్ యూనియన్ నాయకులు. కె విజయ కుమారి. పి, కుమారి. చోడి, లక్ష్మీ ప్రసన్న కుమారి. అంగనవాడి,ఆశ వర్కర్స్, స్కూలు సానిటేషన్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎలక్ట్రీషియన్ డే సందర్భంగా
## పట్టణంలో బైక్ ర్యాలీ
### - ఎమ్మెల్యే తెల్లం చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ



ఎటపాక/భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ : తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ భద్రాచలం యూని యన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్ డే సందర్భంగా సోమవారం భద్రాచలం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వేదికగా జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ కార్మికులందరూ కచ్చితంగా ప్రభుత్వం ద్వారా లేబర్ కార్డును పొంది ఉండాలని, తద్వారా కార్మికులకు ప్రమాద బీమా రూ.6 లక్షలు, ఆ యూనియన్ కార్డు మీద ఉన్న మరెన్నో ప్రభుత్వం ద్వారా వచ్చే ఆర్థిక సహాయాలను ప్రతి కార్మికుడు వినియోగించుకోవాలని తెలియజేశారు. యూనియన్ల సభ్యత్వం ప్రతీ కార్మికుడు పొంది ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, నర్రా రాము, చింతాడి వెంకటరెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, నాగేంద్ర, పుల్లగిరి నాగేంద్ర, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల వెంకట్, జిల్లా ప్రైవేటు ఎలక్ట్రికల్ యూనియన్ అధ్యక్షులు చుక్క సుధాకర్, సెక్రటరీ ఎస్కె రహీం, ట్రెజరర్ మండా పుల్లారావు, నాగేంద్ర, జయ నాగు, భరత్, రాజేష్, వాసు, లోకేష్ , సిహెచ్ రవి, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

### ఘనంగా జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# క్రీడ సంస్కృతిక సమ్మేళన కార్యక్రమాలు

**అలరించిన ఆట పాటలు**
**ప్రేక్షకులను ఆకట్టుకున్న చిన్నారుల విచిత్ర వేషధారణ...**
**క్రీడల్లో ప్రతిభావంతులకు భారీ నగదు బహుమానం**
**జెకె సిటీ జ్ఞాపికలు అందజేత**









**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగువారి ప్రియమైన పెద్ద పండుగ సంక్రాంతి సందర్భంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ సారధ్యంలో 40 రోజుల పాటు జరిగిన అంతర్రాష్ట్ర క్రికెట్, వాలీబాల్ పోటీలు ఆర్చరీ, ఫుట్బాల్, ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది. క్రీడల్లో విజేతలైన వారికి గణ తంత్ర దినోత్సవ సందర్భంగా క్రీడాకారులకు కళాకారులకు ప్రోత్సాహకాలను అందజేయడం జరిగింది... జమాల్ ఖాన్ స్థానిక అధికారులు ప్రజా ప్రతినిధులు తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కళ వేదికపై పాల్వంచకు చెందిన ఎస్కే హుస్సేన్ చింతూరు చల్లని పల్లె తల్లి అని పాటను ఆలపించారు. ములుగు జిల్లాకు చెందిన మార్తా రవి పలు చలనచిత్రాల్లోను ఈటీవీ జబర్దస్త్ అంతర్జాతీయ కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రముఖ ఇంద్ర జాలికుడు అద్భుత ప్రదర్శన ప్రేక్షకులను ఆకటుకుంది. మండలంలోని పలు విద్యాసంస్థలకు చెందిన బాల బాలికలు చిన్నారుల ఫ్యాషన్ షో తో పాటు స్వతంత్ర సమరయోధుల వేషధారణలు, నేటి సమాజంలో సెల్ఫోన్ వాడకంపై యువత సామాజిక స్పృహను కోల్పోవడం సెల్ఫీలతోనే సరిపెట్టుకోవడం విద్యార్థులు సెల్ఫోన్ వినియోగం దుష్ప్రభావ సందేశాన్ని అందజేసే విధంగా చేసిన ప్రదర్శన స్ఫూర్తిదాయకంగా నిలిచింది. మూడువేల కు పైగా ఈ కార్యక్రమానికి ప్రేక్షకులు హాజరై విజయవంతంగా కార్యక్రమం కొనసాగింది. జమాఖాన్ ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ ఏజెన్సీ నాలుగు మండలాలో నే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఒరిస్సా ఛత్తీస్గఢ్ లో కూడా ట్రస్ట్ ద్వారా అనేకమంది వరద బాధితులకు, అగ్ని బాధితులకు, వికలాం గులకు, అనాధలకు ట్రస్ట్ ద్వారా లక్షలాది రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిం దన్నారు. 2022 నుండి 23 సంవత్సరకాలంలో 31, 40,000 బాధితులకు వస్తు నగదు రూపేనా సహాయం అందజేయడం జరిగిందన్నారు. 2023 నుండి 2020 నాలుగు వరకు సంవత్సర కాలంలో 44 లక్షల 30 వేల రూపాయల ఖర్చుతో వివిధ గ్రామాల్లో బోర్లు వేసి నీటి ఎద్దడిని తీర్చడం జరిగింది. వరద బాధితులకు ఇల్లు కోల్పోయిన వారికి ఇంటి నిర్మాణ సామాగ్రి, నిత్యవసర వస్తువులు బట్టలు వంట పాత్రలతో సహా నగదు పైకాన్ని కూడా అంద జేయడం జరిగింది. అర్థ శతాబ్దపు అంధకారాన్ని బ్రిడ్జిపై విద్యుత్ లైట్లను 70 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసి వెలుగులు నింపారని కొనియాడారు. నిర్ణయ సంఘం నడుపుతున్న వృద్ధ అనాధ ఆశ్రమాన నిర్మాణానికి 1,50,000 విలువ చేసే పై కప్పును ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. చింతూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో త్రాగునీరు సమస్య తెలిపిన అధికారుల మాట ప్రకారం 65 వేల రూపాయల వ్యయంతో మంచినీటి బోరు ఏర్పాటు. మారుమూల గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించడం, వీధిలైట్లు సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారని ఇంకా నాలుగు మండలాల్లో ఏంటి యజమానులు అకాల మరణం చెందిన బాధిత కుటుంబాలకు తక్షణసాయంగా 5000 రూపాయలను అందజేయటం ప్రమాదంలో కాళ్లు కోల్పోయిన వారికి సొంత ఖర్చులతో జైపూర్ కాళ్ళను ఏర్పాటు చేశారు. ఇలా అనేక సహాయ కార్యక్రమాలపై జమాల్ ఖాన్ ట్రస్ట్ ను వారి సేవలను కొని ఆడారు. అనంతరం లక్కీ డ్రా ద్వారా పలువురికి విలువైన వస్తు వులు వేదికపై అందజేశారు. అనంతరం గోల్డ్ మెడల్ గ్రహీత మధు చందన వెయిట్ లిఫ్టర్ కు గంగాధర్ కు స్థానిక యువత జెకె సిటీ సన్మానం నిర్వహించారు.

జమాల్ ఖాన్ను కూడా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెకె సి టీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్, తనయుడు ఇమ్రాన్ ఖాన్, అబ్రార్ ఖాన్, అటవీ శాఖ అధికారి తిమ్మ సాయి, సిపిఎం మండల కార్యదర్శి పల్లపు వెంకట్, బిజెపి మండలాధ్యక్షులు దాసరి వెంకటరమణ, వైస్ ఎంపీపీ సుధాకర్ చిన్ని, టిడిపి నాయకులు పి సాల్మన్ రాజు, ముత్యాల శ్రీరామ్, పొదిలి రామాం ావు, నరసింహారావు, సురేష్ చౌదరి, జనసేన మండలాధ్యక్షులు మడివి రాజు, కూనవరం మండలాధ్యక్షుడు చందు, రసూల్, విఆర్ పురం మండల మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు ఎస్ కె రియాజ్, జీవన్ కుమార్, ఎస్కే షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ పెన్షనర్స్ కి ప్రభుత్వమే బిల్డింగ్ కేటాయించాలి

**సామాజిక కార్యక్రమాలలో ముందంజ - భద్రాచలం రిటైర్ ఉద్యోగుల సేవలు అభినందనీయం**
**- మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ డిమాండ్**



**ఎటపాక / భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం ఆధ్వర్యంలో చేస్తున్న సేవ కార్యక్రమాలు అభినంద నీయమని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగులుగా 30 సంవత్సరాలకు పైగా ప్రజలకు సేవలు అందించి రిటైర్మెంట్ తర్వాత నాకు ఎందుకులే అని కూర్చోకుండా ప్రజలకు మరేంతో సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రతిరోజు తమ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సభ్యులు చేస్తున్న సామాజిక కార్యక్రమాలు, కంటి చికిత్సా శిబిరాలు యువతకు ఇతర సామాజిక సంఘాలకు ఆదర్శనీయమని ఆయన అన్నారు. వృద్ధాప్యంలో తమ విలువైన సమయాన్ని ప్రజాసేవలో గడపడం మనమందరం గర్వించదగ్గ విషయమని,వీరి నుండి అనేక విషయాలు నేర్చుకునేందుకు అవకాశం ఉందని వారి అడుగుజాడల్లో నడుస్తూ భవిష్యత్తులో కూడా ప్రజలందరూ సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు. ఇంతటి సేవా కార్యక్రమాలు చేస్తున్న ఈ సంస్థ సభ్యులకు ప్రభుత్వం తక్షణమే కార్యాలయం నిర్మించుకునేందుకు పది సెంట్లు స్థలం, కోటి రూపాయల నిధులను సమకూర్చి సంస్థ సభ్యులు మరెన్నో సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేందుకు ప్రభుత్వం తగు చొరవ తీసుకోవాలని, ఈ సంస్థ చేస్తున్న కార్యక్రమాలకు ప్రభుత్వం కూడా చేయూతను అందించాలని ఆయన కోరారు. ఈ విషయమై ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులుగా పనిచేస్తున్న భట్టి విక్రమార్క , తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు తగు చొరవ తీసుకోవాలని, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు, పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ , ఫారెస్ట్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ పొదెం వీరయ్య , జిల్లా కలెక్టర్ తగు చొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రాజ్యాంగం ద్వారా మన హక్కుల సాధించుకోవచ్చు
### - ఓటు హక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం దళిత గిరిజన ప్రజా సంఘాల కన్వీనర్ మర్రిబాబ్జి ఆధ్వర్యంలో రాజమండ్రి క్వారి మార్కెట్ సెంటర్ నుండి కార్, బైక్ ర్యాలీ గోకవరం బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వరకు జరిగింది.అంబేద్కర్ విగ్రహానికి ప్రముఖులు పూల మాలంకరణలు చేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో మర్రి బాబ్జి అధ్యక్షతన సమావేశం జరిగింది. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని పోల్చి చూసుకోవాలని ఆయన అన్నారు. హక్కుల కోసం నిరంతరం పోరాటాల ద్వారానే సాధించుకోవడం జరుగుతుందని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోర్టులు కూడా సరైన న్యాయాన్ని అందించడం లేదని అన్నారు. ముఖ్య అతిథి ప్రముఖ దళిత నాయకులు రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఓఎన్జీసీ డి.యం.ఆర్ శేఖర్ మాట్లాడుతూ రాజ్యాంగం వచ్చిన తర్వాతే అందరికీ సమాన హక్కులు కలిగాయని, భారత దేశంలో అనేక మతాలు కులాలు ఉన్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వం రాజ్యాంగ ద్వారానే సాధ్యమైందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చడానికి పాలకు కులాలు కుట్రలు చేస్తున్నాయని, రాజ్యాంగం స్థానంలో మను ధర్మశాస్త్రాన్ని ప్రవేశపెట్టాలని చూస్తున్నాయని కాబట్టి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఈ దేశ పౌరులందరిపై ఉందని ఆయన అన్నారు. కాశీ నవీన్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగమే దేశానికి రక్షణ అని, రాజ్యాంగాన్ని సరిగా అమలు కోసం పోరాటం ఛేయాలని అన్నారు.అమీర్ పాషా,డాక్టర్ టీ.కే విశ్వేశ్వర్ రెడ్డి, దాసి వెంకటరావు,ఎల్వీ ప్రసాద్, విజయ్ పాల్, బర్రె కొండబాబు రాజ్యాంగం గొప్ప తనం పై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ సుబ్బారావు, అంబటి సత్యనారాయణ, ఆర్ నాగేశ్వరరావు, జల్లి ప్రసాద్, చింత అనిల్ బాబు, కే. భీమయ్య, డి. దుర్గాప్రసాద్, బాబు రాజేంద్రప్రసాద్, మద్దా మణి, బి.ఎన్.రావు,బాంసప్ శ్రీను,కే. శివకుమార్, మోహన్, కొమ్మర్థి బాబ్జి, డాక్టర్ ఆనంద్ చంద్ర,డా.అఖిల్ అహ్మద్,యువ నాయకుడు యల్. ప్రభు అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బాటలోనే వారి తనయుడు లోకేష్ రాష్ట్రాభివృద్ధి

**- లోకేష్‌లను చూసి నేర్చుకోండి**
**- దావోస్ పర్యటనతో రాష్ట్రానికి పెట్టుబడుల వరద**
**- వైకాపా హయాంలో ఉన్న పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలిపోయాయి**
**- వైకాపా నేతల రాజీనామాలన్నీ బూటకాలే**
**- తప్పు చేసిన వారిని మా కూటమి ప్రభుత్వం వదిలిపెట్టదు**
**- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లను చూసి వైకాపా నాయకులు చూసి నేర్చుకోవాల్సిన విషయాలను చాలా ఉన్నాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. దేశంలోనే సీనియర్ మోస్ట్ నేతగానే కాదు... ఏ విషయంలో ఎంత వరకూ స్పందించాలో తెలిసిన నేత... ఏ విషయాన్ని ఎలా నడిపించాలో... ఎలా మెలగాలో బాగా తెలిసిన నాయకుడని తెలిపారు. ఆయన బాటలోనే వారి తనయుడు లోకేష్ రాష్ట్రాభివృద్ధి... ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతం వైకాపా పాలనలో దావోస్ లో ఎకనామిక్ ఫోరమ్ మీట్ కి సైతం వెళ్లలేని పరిస్థితులు చూసామన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటి మంత్రి నారా లోకేష్, పరిశ్రమల మంత్రి టిజి భరత్ టీమ్ నాలుగు రోజుల దావోస్ పర్యటన ఏ విధంగా విజయవంతంగా జరిగిందో కూడా చూశామన్నారు. అక్కడ చలివేస్తోంది.. ఐటి మంత్రి వెళ్లి ఏమి లాభమని వైసిపి వాళ్ళు చేసిన విమర్శలకు చెక్ పెడుతూ ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడానికి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకోవడమే లక్ష్యంగా దావోస్ పర్యటన జరిగిందన్నారు. దాదాపు 15 ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనువైన వాతావరణాన్ని సమ్మిట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ వివరించి చెప్పారన్నారు. వాణిజ్యాభివృద్ధికి, పారిశ్రామికవేత్తల కోసం రాష్ట్రం కొత్తగా తీసుకువచ్చిన పాలసీలు, స్వర్ణాంధ్ర-2047 ప్రణాళికలు, పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయసహకారాలను విడమరిచి చెప్పారన్నారు. పక్కా హామీగా పెట్టుబడులు వచ్చే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి చేసారని వివరించారు. ఫలితంగా పలు ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఆసక్తి కనబర్చాయన్నారు. స్వయంగా రాష్ట్రంలో పర్యటించి పెట్టుబడుల అంశాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఆయా సంస్థలు సుముఖత వ్యక్తం చేస్తున్నాయన్నారు. ఫలితంగా రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు రావడంతో పాటు యువతకు ఉపాధి లభిస్తుందని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదన్నారు. పాలకులకు చిత్తశుద్ధి, ప్రశాంత వాతావరణ పరిస్థితులు, వసతుల కల్పనకు మొగ్గుచూపడం చేస్తే ఖచ్చితంగా పరిశ్రమలు పెట్టేవాళ్ళు, వ్యాపారాలు చేసేవాళ్ళు నిరభ్యంతరంగా వస్తారని, అలాంటి సత్తా కూటమి ప్రభుత్వానికి ఉందన్నారు. తమ భవిష్యత్తు నాయకుడు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాభివృద్ధి... ప్రజా సంక్షేమం కోసం చేసిన యువగళం పాదయాత్రకు రెండేళ్లు పూర్తయ్యిందని, ఆ యువగళం పాదయాత్రతో వైసిపి గుండెల్లో రైళ్లు పరుగెత్తించారన్నారు. పాదయాత్రకు వచ్చిన స్పందన చూసి వైకాపా వారు హడలెత్తిపోయారన్నారు. రకరకాల కుట్రలు చేసి, చివరకు పాదయాత్ర ఆపాలని ఎన్నో అడ్డంకులు కల్పిం చారని పేర్కొన్నారు. ఎన్ని చేసినా మొక్కవోని దీక్షతో లోకేష్ పాదయాత్ర పూర్తిచేశారని, లోకేష్ చేసిన పాదయాత్రతో టిడిపి శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేసామన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన పోయి కూటమి ప్రభుత్వం ఏర్పడడానికి లోకేష్ పాదయాత్ర కూడా కీలకం అయిందన్నారు. కాగా విజయసాయిరెడ్డి రాజీనామా పై స్పందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పందించారు. జగన్ ఆడిస్తున్న నాటకమే విజయసాయి రాజీనామాగా అభివర్ణించారు. విజయసాయి మాటల్ని నమ్మాల్సిన అవసరం లేదన్నారు. చేయాల్సిందంతా చేసి... నేను వ్యక్తిగతంగా ఎవర్నీ విమర్శించలేదంటే చెల్లుతుందా అని ప్రశ్నించారు. కూటమి గేట్లు తెరిస్తే వైసిపి ఖాళీ అయిపోతుందన్నారు. విజయ సాయితో సహా తప్పు చేసిన వారిని కూటమి ప్రభుత్వం విడిచిపెట్ట దన్నారు. మీడియా సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, తాడేపల్లిగూడెం పరిశీలకులు నక్కా చిట్టిబాబు, నగర కమిటీ ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యల రమణ, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవీవరప్రసాద్, ఉమా మార్కండేయ స్వామి ఆలయం మాజీ చైర్మన్ యిన్నమూరి దీపు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, 47వ డివిజన్ ఇన్‌ఛార్జ్ బేసరి చిన్ని, నాయకులు హరి బెనర్జీ, శివారెడ్డి పాల్గొన్నారు.

సినీ వాయిస్ CINEMA



## వీరమల్లుపై ఔరంగజేబు కత్తి దూసేదిలా!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా పీరియాడిక్ చిత్రం హరిహర వీరమల్లు భారీ అంచనాల మధ్య తెరకె క్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పవన్ కళ్యాణ్ వీరమల్లు లుక్ ఆద్యంతం ఆకట్టుకుంది. టీజర్‌లో పవన్ వారియర్ పాత్రలో అదరగొట్టాడు. పవన్ కళ్యాణ్‌ఆహార్యం, కత్తి దూసే సన్నివేశాలు ఆద్యంతం హైలైట్ అయ్యాయి. దో పీడికి గురవుతోన్న పేదవాడి కోసం యోధుడి ఎలాంటి తిరుగుబాటుకు పిలుపునిచ్చాడు? అన్నది ఆద్యంతం ఆకట్టుకుంది. దొంగలపై దొర ఎలా తిరగబడ్డాడు? అన్నది టీజర్ లో చెప్పేసారు. ఇందులో మొఘల్ చక్రవర్తి పాత్రలో బాబి డియోల్ నటిస్తున్నట్లు టీజర్లో రివీల్ చేసారు. అయితే ఆ పాత్రను టీజర్ లో హైలైట్ చేయలేదు. దీంతో ఆ పాత్ర గెటప్ ఎలా ఉంటుందనే ఆసక్తి అందరిలో మొదలైంది. తాజాగా బాబి డియోల్ జన్మదినోత్స వాన్ని పురస్క రించుకుని నేడు అతడి ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేసారు. మొఘల్ చక్రవర్తి పాత్రలో బాబి డియోల్ ఒదిగిపోయాడు. ఇందులో అతడు ఔరంగజేబు రోల్ పోషిస్తున్నాడు. అతడి ఆహార్యంలో ఒదిగిపోయాడు. ఆహార్యంలోనే రాజసం ఉట్టిపడుతుంది. ఔరంగజేబు గెటప్, దుస్తుల్లో కత్తి దూస్తోన్న వైనం...చుట్టూ తన సామ్రాజ్యంతో దాడికి సన్నద మవుతోన్న వైనం హైలైట్ అవుతుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుంది. యానిమల్ తర్వాత బాబి డియోల్ కి పడిన మరో మంచి పాత్ర ఇది. మొఘల్ సామ్రాజ్యంలో ఔరంగజేబు పాత్ర ఎంతో కీలకమైనది. అలాగే సినిమా రిలీజ్ తేదీని పోస్టర్ లో చిన్నగా ఓ మూలన హైలైట్ చేసారు. ప్రస్తుతం ఈ సినిమా ఇంకా షూటింగ్ దశలోనే ఉంది. కానీ షూటింగ్ డిలే కారణంగా వాయిదా పడుతుందనే ప్రచారం జరుగుతోంది.

## పూజాహెగ్డేకి పోటీగా బాహుబలి అందం !

రాఘవ లారెన్స్ కాంచన-4కి రంగం సిద్ధం చేస్తోన్న సంగతి తెలిసిందే. లారెన్స్ కి కూడా సరైన హిట్ పడి చాలా కాలమవుతోంది. కొత్త ప్రయత్నాలేవి ఫలించలేదు. దీంతో మరోసారి ముని సీక్వెల్ నే నమ్ముకోవాల్సి వచ్చింది. దీనిలో భాగంగా నాల్గవ ఇన్‌స్టాల్‌మెంట్‌ని తెరపైకి తెస్తున్నారు. ఇప్పటికే స్టోరీ సిద్ధమైంది. గోల్డ్ మైన్స్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా హీరోయిన్‌గా ముంబై బ్యూటీ పూజాహెగ్డేని ఎంపిక చేసినట్లు ప్రచారం జరుగుతోంది. తెలుగు, తమిళ భాషల్లో పూజాకి క్రేజ్ ఉండటంతో? అమ్మడిని ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. అయితే ఇందులో మరో హీరోయిన్ కి ఛాన్స్ ఉంది. ఇప్పుడా పాత్ర కోసం బాలీవుడ్ హాట్ బ్యూటీ నోరా పటేహీని తీసుకున్నారుట. లారెన్స్ ఇప్పటికే ఆమెని సంప్రదించి పాత్ర గురించి చెప్పగా అంగీకరించినట్లు తెలుస్తోంది. లారెన్స్ పక్కన మెయిన్ లీడ్ పూజ అయినా? కథను మలుపు తిప్పే పాత్ర మాత్రం నోరాదే అవుతుందని అంటున్నారు. సినిమాలో ఫ్లాష్ బ్యాక్‌లో వచ్చే థ్రిల్లింగ్ సన్నివేశాలు నోరాపైనే ఉంటాయని వినిపిస్తుంది. మొత్తాని కి లారెన్స్ నోరా పటేహీకి పెద్ద పీట వేసినట్లే తెలుస్తోంది.



## బికినీ లుక్‌లో రిధిమా తివారీ



రిధిమా తివారీ టెలివిజన్ మరియు చలనచిత్రాలలో ఆమె ఆకర్షణీయమైన నటనకు ప్రసిద్ధి చెందిన ప్రతిభావంతులైన భారతీయ నటి. జనవరి 14, 1990న జన్మించిన ఆమె, దో దిల్ ఏక్ జాన్, ససురల్ గెండా ఫూల్ మరియు గులామ్ వంటి ప్రముఖ టీవీ షోలలో చెప్పుకోదగ్గ పాత్రలతో వినోద పరిశ్రమలో తనకంటూ ఒక సముచిత స్థానాన్ని ఏర్పరచుకుంది. తివారీ 2017లో బేగం జాన్ చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు, అక్కడ ఆమె స్థిరపడిన తారలతో పాటు తన నటనా నైపుణ్యాన్ని ప్రదర్శించింది. సంవత్సరాలుగా, ఆమె భారతీయ టెలివిజన్‌లో సుపరిచితమైన ముఖంగా మారింది, ఆమె బహుముఖ ప్రజ్ఞ మరియు ఆమె క్రాఫ్ట్ పట్ల అంకితభావానికి ప్రశంసలు అందుకుంది. ఇటీవల, రిధిమా తివారీ బికినీలో హాటెస్ట్ ఫోటోలను షేర్ చేసింది, మీరు కోరుకున్నట్లుగా ఫ్రీడమ్ అని క్యాప్షన్ ఇచ్చారు. స్వేచ్ఛా జీవితం రిధీమా ఆమె పరిశ్రమలో మెరుస్తూనే ఉంది, రిధిమా రాబోయే ప్రాజెక్ట్‌ల గురించి అభిమానులు ఉత్సాహంగా ఉన్నారు. ఆమె నటి సారా ఖాన్ నిర్మించిన చలనచిత్ర ఛాయిసెస్‌లో కనిపించనుంది. ఈ నెలాఖరులో చిత్రీకరణ ప్రారంభం కానుంది. ఈ చిత్రం జీవితంలో నిర్ణయాధికారం యొక్క సంక్లిష్టతలను అన్వేషించడానికి హామీ ఇస్తుంది. ఇది ఆమె ఫిల్మోగ్రఫీకి ఒక చమత్కారమైన అదనంగా ఉంటుంది.

### జాతీయస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో
## వన్నె చింతలపూడి హైస్కూల్‌నకు ద్వితీయ బహుమతి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి(సమనస) జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు దక్షిణ భారతదేశ స్థాయిలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పి. రోహిత్, శశివదన రూపొందించి మల్టీపర్పస్ సైక్లింగ్ మిల్ ప్రాజెక్టునకు ద్వితీయ బహుమతి రావడం తో పలువురు రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా బహుమతి అందుకుని తమ పాఠశాల వస్తున్నా వారిని విద్యార్థులు తో ఘన స్వాగతం పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. విజయం సాధించిన విద్యార్థులు పి.రోహిత్, శశివదన ఈ కార్యక్రమానికి గైడ్ గా వ్యవహరించిన ప్రధానోపాధ్యాయులు జి.నాగసత్యనారాయణ, ప్రకాష్‌కు అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు, జెడ్పిటిసి సభ్యులు పందిరి శ్రీహరి రామగోపాల్, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి బాబు, స్థానిక సర్పంచ్ నక్కా రాజారత్న నాగవాణి కృష్ణ, పరమట శ్యామ్ కుమార్,డీఈవో డాక్టర్ షేక్ సలీం భాషా, డివై ఈవో జి సూర్య ప్రకాశం, డీఎస్ఓ జీ వీ వి సుబ్రహ్మణ్యం, సీఎం ఓ బి వి సుబ్రహ్మణ్యం, ఏ ఎం ఓ రాంబాబు, ఎం ఏ కె భీమారావు, ఎస్ఎంసి చైర్మన్ ఎలిపే ముత్యాల బాబు, మాజీ ఎస్ఎంసి వైస్ చైర్మన్ కరెళ్ల జగదాంబ రమేష్,ఎస్ఎంసి సభ్యులు, స్థానిక ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ శ్రీమన్నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, పలువురు గ్రామ పెద్దలు తదితరులు అభినందనలు తెలియచేశారు.

## సిఐ దొరరాజుకు ఉత్తమ పురస్కారం



**మండపేట మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట రూరల్ సిఐ పీతల దొరరాజు చేసిన సేవలకు ఉత్తమ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు కలెక్టర్ మహేష్ కుమార్ అవార్డు అందజేశారు.

## బడి గోడలైనా? గుడి గోడలైనా? సినిమా పోస్టర్లు అంటించడంలో తగ్గేదే లే

- కాలేజీ గోడలపై సినిమా పోస్టర్లు కథనానికి కనీస స్పందన లేదు - ఒకప్పుడు జర్నలిజానికి విలువలు ఉండేవి - నాడు పేపర్‌లో కదనాన్ని చూసి ప్రభుత్వ అధికారులు స్పందించే తీరు ప్రజలను ఆలోచింపజేసేది - నేడు తుతూ మంత్రంగా వదిలేస్తున్న పరిస్థితి

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** విశ్వం వాయిస్ న్యూస్ పేపర్‌లో ఈ నెల 22వ తేదీన ప్రచురించిన కాలేజీ గోడలపై సినిమా వాల్ పోస్టర్లు కథనానికి కనీస స్పందన లేదు. వివరాలు ఇలా వున్నాయి. రామచంద్రపురంలో ప్రభుత్వ కాలేజీ అయిన శ్రీ కృతివెంటి పేర్రాజు పంతులు కళాశాల గోడలపై విపరీతంగా సినిమా వాల్ పోస్టర్లు దర్శనం ఇస్తున్నాయి. దియేటర్ ల యాజమాన్యన్ని ప్రశ్నించే వారు లేకుండా పోయింది. ఎంతో చూడ ముచ్చట్టిగా అందమైన అక్షరాలుతో అద్భుతమైన అర్థాలు వచ్చే రితిలో విద్యార్థుల తో పాటు, ప్రజలను చైతన్య పరిచే విధంగా ఉండేవి. అయితే నేడు అవి పూర్తిగా కనబడకుండా సినిమా వాల్ పోస్టర్ లుతో నిండిపోయింది. ఇదే విషయంపై విశ్వం వాయిస్ న్యూస్ పేపర్‌లో కథనాన్ని ప్రచురించిదనే విషయం అందరికి తెలిసిందే. ఇది ఇలా ఉంటే అదే కాలేజీ చెందిన శ్రీ కృతివెంటి పెర్రాజు పంతులు ఏడ్యూకేషన్ ట్రస్ట్ బోర్డుతో పాలిటెక్నిక్ కాలేజీ మరియు సర్వతిదేవి ఆలయం వుంది.అలానే ఇదే గుడికి అనుకోనివున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గోడలపై కూడా తగ్గేదేలే అంటూ సినిమా వాల్‌పోస్టర్‌లు విచ్చలవిడిగా అంటించేస్తున్నారు. ప్రధాన రహదారి మార్గం అయినా,అనేక సందర్భాలుగా నిత్యం కాలేజీ మరియు సర్వతి దేవి గుడికి అనేక సార్లు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులుతో పాటు కాలేజీ సిబ్బంది, ప్రజలు కూడా సందర్శించిస్తూ వుంటారు.అయినా చూసినా నాకునేందుకులే అనుకున్నవాళ్లే అందరూ.నిజానికి ప్రస్తుత కాలంలో న్యూస్ పేపర్ లో వచ్చే కథనాలకు విలువ లేకుండా పోయింది. ఒకప్పుడు పేపరు మొత్తంలో ఒక మూలన చిన్న కథనం వస్తే వెంటనే ఆగమేఘాలు మీద ప్రభుత్వ అధికారులు స్పందించి వెంటనే విచారణ మొదలు పెట్టెవారు.ఇప్పుడు పరిస్థితి దానికి భిన్నంగా వుంది.ఎలా అంటే ఏదో రాస్తారులే జర్నలిస్టులకు వేరే పని లేదన్నట్లు పరిపాలన చేస్తున్న వాళ్ళ తో పాటు ప్రభుత్వ అధికారులు,ప్రజలలో ఒక అభిప్రాయంగా తుతూ మంత్రంగా వుంది. చాలా సందర్భాలలో సమాజం మారాలి, ముందు వున్న తరాలకి మార్గదర్శిగా ఉండాలి అని చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్న రోజులు ఇవి.కాని నేటి యువతపై సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా వుందని అందరికి తెలిసిందే.అయితే ఏ ఒక్కడి వలనో సమాజం మారాలి అంటే కష్టంమే,కాని కులాలకు,మతాలకు అతీతంగా భారత దేశ సంప్రదాయాలను గౌరవం నిస్తూ నేటి తరం అలానే రాభోయే తరాలు ఉంటాయి అని ఆశిస్తూ.. ధన్యవాదములు




విశ్వంవాయిస్
కాలేజీ గోడలపై సినిమా వాల్‌పోస్టర్లు

### ఉత్తమ సేవ పురస్కారాలు అందుకున్న
## ఆర్డీవో పి.శ్రీకర్,తహిసీల్ధార్ వై.రాంబాబు,సబ్ ఇన్స్పెక్టర్ సురేంద్ర



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమసేవ పురస్కారాలు అందుకున్న కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్, తహిసీల్ధార్ వై.రాంబాబు, కొత్తపేట సబ్ ఇన్స్పెక్టర్ సురేంద్ర కి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, బీజేపీ మండల అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు,రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణలు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు చేసి ఉన్నత అవార్డులు పొందాలి అని తెలియజేశారు.



విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
కెరీర్ వాయిస్
క్రీడావాయిస్
హెల్త్ వాయిస్
కిడ్స్ వాయిస్
కిసాన్ వాయిస్
సక్సెస్ వాయిస్
తీర్పు వాయిస్
వనిత వాయిస్
విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com